


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 08 జనవరి 2026

పేజీలు 15


## వైసీపీకి జెండా ఉంది కానీ..

# అజెండానే లేదు!



నీటి విషయంలో రాయలసీమకు చంద్రబాబు ద్రోహం చేస్తున్నారని జగన్మోహన్‌రెడ్డి విమర్శిస్తున్నారని, ఆయనకు వైసీపీకి జెండాఉందికానీ అజెండానే లేని రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆరోపించారు.

### రాయలసీమకు అన్యాయం చేసింది జగన్మోహన్‌రెడ్డినే !

- జగన్‌రెడ్డి పాలనలో హంద్రీనీవాకు ఖర్చు చేసింది రూ. 534కోట్లు
- ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమలోకి ప్రాజెక్టులకు ఈ 18నెలల్లో ఖర్చు చేసింది రూ. 5344కోట్లు
- చెర్లోపల్లి ప్రాజెక్టుకు పూర్తి చేసింది మేమే.. ప్రస్తుతం చెరువులకు నీటిని నింపుతున్నది కూడా మేము
- పులివెందుల నియోజకవర్గానికి కూడా కదిరి నుంచే నీటిని పంపిణీ చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుది
- పదే పదే అబద్ధాలు మాట్లాడితే నిజాలు అయిపోవు

జగన్‌కు, వైసీపీకి చురకలంటించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్ :** బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 1983 నుంచి ఉమ్మడి రాష్ట్రంలో పాటు నవ్యాంధ్రప్రదేశ్‌లో అధికారం, ప్రతిపక్షంలో తెదేపా ఉందన్నారు. 1983 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ కరువు ప్రాంతంగా రాయలసీమను ఆదుకోవడానికి తెలుగుగంగ ప్రాజెక్టు ను ఏర్పాటు చేశారనితెలిపారు. అలాగే హంద్రీనీవా, వెలుగోడు, అవుకు రిజర్వాయర్, ఎస్‌బీఆర్, బ్రహ్మసాగర్ ప్రాజెక్టుల ను ముఖ్య మంత్రి చంద్రబాబు నిర్మించారన్నారు. సీఎం చంద్రబాబు ఎక్కడ రాయలసీమకు అన్యాయంఎక్కడ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవాతో రాయలసీమ ప్రాంతం 3850 క్యూసెక్‌ల డిచార్జ్‌లు కోసం 2019కృషి చేయడం జరిగిందని, ఆపై జగన్మోహన్‌రెడ్డి వచ్చాక 2019-24 మధ్య హంద్రీనీవాకు పక్కన పెట్టేశారని, కనీసం తట్టెడు మట్టిని వేయలేదని విమర్శించారు. జగన్ హయాం లో హంద్రీనీవా కోసం

మిగతా 2లో

### గణతంత్ర వేడుకల కోసం

# అన్ని ఏర్పాట్లు చేపట్టాలి..

## డిఆర్‌ఓ ఏ.మలోల..



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని డిఆర్‌ఓ ఏ.మలోల ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై ఆయా శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను బాగా నిర్వహించాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ ఓవరాల్ ఇంచార్జిగా ఉంటారన్నారు. జనవరి 26వ తేదీన నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు ముందుగానే చేపట్టాలన్నారు. పెరేడ్ కోసం ఎన్సిసి, ఇతర స్కౌట్ విద్యార్థుల ఏర్పాటు చేయాలన్నారు. ప్రోటోకాల్ ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓకి సూచించారు. జాతీయ సమైక్యత ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్‌ఓకి సూచించారు. ఫైర్ సేఫ్టీ ఏర్పాటు చేయాలని, ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలవుతున్న

మిగతా 2లో

### దేవమ్మ జాతరకు ప్రముఖులతో

# కిటకిటలాడిన రాకెట్ల

- ధర్మ తేజ ఆహ్వానానికి భారీగా పాల్గొన్న ప్రముఖులు
- విందులో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు అంబికా, బికే, జిల్లా నాయకులు
- చరిత్రలో చూడని రీతిలో జాతర విందు భోజనాలు
- దేవినేని కుటుంబం విందులో జిల్లా ప్రజలతో కిటకిటలాడింది
- ప్రజలకు ఇబ్బంది లేకుండా భారీ ఏర్పాట్లు చేసిన దేవినేని సోదరులు
- మా ఆహ్వానానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు - ధర్మ తేజ




**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** దేవమ్మ జాతరకు ప్రముఖులతో కిటకిటలాడిన రాట్ల గ్రామం, దేవినేని ధర్మతేజ ఆహ్వానానికి భారీగా ప్రముఖులు పాల్గొన్నారు. ఉదయం నుండి విందులో పాల్గొనడానికి టిడిపి జిల్లా నాయకులు, ఎంపీలు ఎమ్మెల్యేలు, భారీ సంఖ్యలో ప్రముఖులు పాల్గొనడంతో చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో ప్రజలు పాల్గొనడం విశేషంగా మారింది. దేవినేని కుటుంబం ఇందులో జిల్లా ప్రజలతో కిటకిటలాడింది. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దేవినేని సోదరులు భారీ ఏర్పాట్లను చేసి, ప్రజలకు సౌకర్యవంతంగా అన్ని వారే చూసుకోవడం విశేషంగా మారింది.

మిగతా 4లో




## ఆసుపత్రిలో

# రింగ్ మాస్టర్

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఆ ఉద్యోగి వ్యవహారం అత్యంత చర్చనీయాంశంగా మారింది. గతంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చక్రం తిప్పిన ఆ ఉద్యోగి ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తన రింగ్ మాస్టర్ వ్యవహారాన్ని నడిపేందుకు పావులు కదుపుతున్నారు. గతంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న సమయంలో విధులు నిర్వహించే విభాగానికి కాకుండా ఇతర విభాగాలలో ఎగ్జామినేషన్ డ్యూటీ నిర్వహించినట్లుగా తప్పుడు నివేదికలను సృష్టించి ఏకంగా లక్షల రూపాయలను మాయం చేశాడని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.




- గతంలో మెడికల్ కళాశాలలో చక్రం తిప్పిన ఉద్యోగి
- అన్ని వర్గాల వారిని వేధింపులే లక్ష్యం
- చేయి తడిపితేనే పనులు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత చాకచక్యంగా తన వ్యవహారాన్ని నడిపేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నాడని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా గతంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న కొందరి సిబ్బంది కి పదోన్నతులు కల్పించేందుకు తన బాధ్యతను కీలకంగా వ్యవహరిస్తానని వారి నుంచి భారీ మొత్తంలో నగదును స్వీకరించినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం విధులు కూడా సక్రమంగా నిర్వహించకుండా కళ్ళుగప్పి మొత్తం నగరమంతా చుట్టేస్తుంటాడని ఆరోపణలు ఉన్నాయి. అతని వ్యవహార శైలిపై సొంత శాఖ వారే తీవ్ర ఆరోపణలను చేస్తున్నారు.

03

## బాలసదనంలో అనాథ పిల్లల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం..

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురం బుడ్డప్ప నగర్ లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదనంలో ప్రవేశం కోసం అర్హులైన అమ్మాయిల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సూపరింటెండెంట్ ఖాజీ రఫీమున్నీసా బుధవారం తెలిపారు. తల్లిదండ్రులు లేని, తల్లి లేక తండ్రి లేని, నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయిలకు మాత్రమే అవకాశం ఉంటుందని వివరించారు. ఆరేళ్ల పైబడి 11 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన అమ్మాయిలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. బాలసదనంలో చేరే అమ్మాయిలకు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఉచిత విద్యతో పాటు ట్యూషన్, లైబ్రరీ, వైద్యం, ఆహ్లాదకరం వాతావరణం, ఆటలు, మెనూ ప్రకారం మంచి భోజన, వసతి కల్పించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్: 63099 39275, 86394 68664 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## దేవమ్మ జాతర సందర్భంగా నాయకులను ఆప్యాయంగా పలకరించిన ధర్మ తేజ



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ యువనాయకులు, దేవినేని ధర్మతేజ స్వగ్రామమైన రాకెట్ల గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ దేవమ్మ దేవి జాతర సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఏర్పాటు చేసిన విందుకు హాజరైన కార్యకర్తలను నాయకులతో ఎంతో ఆప్యాయంగా దేవినేని ధర్మతేజ ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి...

▸▸ మొదటి పేజీ తరువాయి

పథకాలు తెలియజేసేలా శకటాల ప్రదర్శన చేయాలని, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై స్టాల్స్ ఏర్పాటు అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. హాజరైన వారికి స్నాక్స్, వాటర్ అందించాలన్నారు. ప్రధాన వేదిక వద్ద స్టేజ్ డెకరేషన్, సిట్టింగ్ ఏర్పాట్ల వద్ద అవసరమైన చర్యలు తీసుకొని పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లా ప్రగతిపై సందేశం సిద్ధం చేయాలన్నారు. వివిధ శాఖల ద్వారా ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు అందించే ప్రశంసా పత్రాల వివరాలను వెంటనే కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయుటకు కృషి చేయాలన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

నార్పల మేజర్ న్యూస్: మండల పరిధిలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గత సర్వసభ్య సమావేశంలో వివిధ గ్రామాల గ్రామ సర్పంచ్ లు అధికారులకు తెలిపిన సమస్యలకు ఎటువంటి పరిష్కారాలు చూపారో వేచి చూద్దాం. సాధారణ సర్వసభ్య సమావేశంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు అందరూ పాల్గొంటారా.

## మళ్ళికేతిలో అభివృద్ధి పనులకు భూమి పూజ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మళ్ళికేతి పంచాయతీలో బుధవారం పలు అభివృద్ధి పనులకు పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి, ఎంపీడీవో దాసనాయక్, పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు.. పల్లె పండుగ, 2.0 వారోత్సవాలలో భాగంగా పశువుల తొట్టి, నాలుగు లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులను మండల అభివృద్ధి అధికారి దాసనాయక్, పార్టీ మండల అధ్యక్షుడు కాదలూరు మోహన్ రెడ్డి ప్రారంభించారు... ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో హనుమేష్, ( సచివాలయం ) సర్పంచ్ మల్లికార్జున, నాయకులు మర్రి స్వామి, సాంకేతిక సహాయకుడు సోమన్న గౌడ, క్షేత్ర సహాయకుడు ఎర్రి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై కత్తితో దాడికి యత్నం..

**- వేట కొడవలితో వెంటపడ్డ వక్రబుద్ధి! - భవానీ నగర్ ఘటనలో ముద్దాయి - గంగాధర్ అరెస్ట్ - వన్‌టౌన్ సిఐ వెంకటేశ్వర్లు**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : నగరంలో మహిళల భద్రతపై ప్రశ్నలు రేపుతున్న ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ఓ మహిళను ఇష్టపడి ఆమె వెంట పడుతూ, చివరకు వేట కొడవలితో భయభ్రాంతులకు గురి చేసిన వ్యక్తిని అనంతపురం 1 టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. కడప జిల్లా లింగాల మండలం ఇంటి ఓబయపల్లి గ్రామానికి చెందిన మన్నల గంగాధర్ ఏ బోయ గంగాధర్ (40) ప్రస్తుతం బుక్కరాయసముద్రం మండలం సంజీవపురం గ్రామంలో నివాసం ఉంటూ, అనంతపురం టౌన్ భవానీ నగర్‌కు చెందిన బాధితురాలు ఆదిలక్ష్మిని గత కొంతకాలంగా వేధిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. తన ప్రేమను అంగీకరించలేదనే కోపంతో ఆమెను భయపెట్టి శారీరకంగా అనుభవించాలనే దురుద్దేశంతో 03-01-2026 సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో భవానీ నగర్‌లో వేట కొడవలితో వెంటపడి బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురైన బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు అయ్యింది. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, టౌన్ డీఎస్పీ



ఎ. శ్రీనివాసరావు పర్యవేక్షణలో, 1 టౌన్ సీఐవెంకటేశ్వర్లు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అందిన సమాచారం మేరకు 07-01-2025 సాయంత్రం 4 గంటలకు అనంతపురం కలెక్టర్ కార్యాలయం సమీపంలోని గోశాల ఎదురుగా ముద్దాయిని అరెస్ట్ చేశారు. అతని వద్ద ఉన్న వేట కొడవలి మరియు ఆటోను పోలీసులు సీజ్ చేశారు. ఈ ఘటనపై Cr.No. 04/2026 కింద BNS సెక్షన్ 64 r/w 62 మరియు ఆర్మ్స్ యాక్ట్ 25(1)(డీ) ప్రకారం కేసు నమోదు చేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని, ఇలాంటి ఘటనలను సహించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. నగరంలో మహిళల భద్రతకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతుందని తెలిపారు.

## వైసీపీకి జెండా ఉంది కానీ.. అజెండానే లేదు

▸▸ మొదటి పేజీ తరువాయి

రూ.2494కోట్లు బడ్జెట్ ప్రవేశపెడితే, కానీ ఖర్చు చేసింది 534కోట్లు అని, ఈయన సీఎం చంద్రబాబును విమర్శిస్తారని మండిపడ్డారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 18నెలల కాలంలో బడ్జెట్‌లో రూ.5113కోట్లపైగా కేటాయిస్తే..ఖర్చు చేసింది రూ. 5344కోట్లు అని ఎమ్మెల్యే తెలిపారు. జగన్ పాలనలో మోటార్లు కాలిపోతే వాటి బకాయిలు కూడా మాపైనే పెట్టిపోయారన్నారు. ఫించో ప్రాజెక్ట్ ప్రాజెక్టు పట్టించుకుపోగా, అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 39 మంది మృతి చెందారని,వారిని పట్టించుకోలేదని, గాలేరు× నగరిప్రాజెక్టు ప్రమాదంలో పడేశారని తెలిపారు. తుంగభద్ర ప్రాజెక్టు గేటు కొట్టుకుపోతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందుకోసం రూ. 54.04కోట్లు ఖర్చు చేసి గేటు అమర్చారని, దీంతో 44 టీఎంసీల నీటిని సేవ్ చేశారన్నారు. అనంతపురం జిల్లా ఏడారి జిల్లా అని, జైసల్మీర్ తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదు అవుతుందని, కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లాపైప్రత్యేక శ్రద్ధ చూపి హంద్రీనీవాద్వారా ప్రాజెక్టులు నిర్మించారన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ పాలనలోకరువు కారణంగా గంజి కేంద్రాలను వామపక్షాలు ఏర్పాటు చేశాయని, పశువులకు నీరు లేక నీటి తొట్టెలను నిర్మించారని, కానీ నేడు అనంతపురం జిల్లా ముఖచిత్రమే మారిందని తెలిపారు. నేడు హార్టికల్చర్‌లో జిల్లా నెంబర్‌వన్ స్థానంలో ఉందని తెలిపారు. 2014-19మధ్యకాలంలో గొల్లపల్లి రిజర్వాయర్‌తో పాటు కదిరి నియోజకవర్గంలో చెర్లోపల్లి ప్రాజెక్టు నిర్మించి, నీటితో నింపామని తెలిపారు. ఈ 18 నెలల కాలంలోనే హంద్రీనీవీ మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా పులివెందుల నియోజకవర్గానికి నీరు ఇచ్చామని తెలిపారు. జగన్మోహన్‌రెడ్డితో పాటు స్థానిక నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమాఅంటూ ఎమ్మెల్యే సవాల్ విసిరారు. ప్రస్తుతం ఉమ్మడి అనంతపురం జిల్లాలో నీరు, రోడ్లు, వసతుల కల్పన చేయడం జరిగిందని, దీంతో పరిశ్రమలు సైతం వస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వాటర్‌మేనేజ్‌మెంట్‌పై ఉన్న ఆలోచనతోనే నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్టుల్లో నీటినితో కళకళలాడు తున్నట్లు తెలిపారు. కదిరి నియోజకవర్గంలోని చెర్లోపల్లి రిజర్వాయర్ ద్వారా ప్రతి చెరువుకు నీటితో నింపుతున్నామని తెలిపారు. కనీసం 2019-24 మధ్య గ్రామీణ రహదారులను నిర్మించలేకపోయారని, తాము వచ్చాక గ్రామాలకు రహదారులు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి, వైసీపీనాయకులు అబద్ధాలు మాట్లాడితే నిజాలు అయిపోవని, ముఖ్యమంత్రి చంద్రబాబుతో కృషితోనే నేడు రాయలసీమ రత్నాల సీమ మారుతోందని ఎమ్మెల్యే తెలిపారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు (గురువారం) నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. సమావేశానికి సంబంధించిన వివరాలను గురువారం విలేకరులకు వెల్లడించారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి వెలిగొండ నరసింహులు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలానికి సంబం ధించి అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను సమావేశంలో వెల్లడించాలని తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని చెప్పారు.

## రాకెట్లలో దేవమ్మ దేవర ఉత్సవాలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని రాకెట్ల గ్రామంలో దాదాపు మూడు శతాబ్దాల తర్వాత నిర్వహించిన గ్రామ దేవత దేవమ్మ దేవర రెండు రోజుల జాతర ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మంగళవారం అర్ధరాత్రి అమ్మవారి విగ్రహానికి విశేష పూజలు ఆచరించారు. పలు ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. బుధవారం ఉదయం నుంచి భక్తజన సందోహంతో రాకెట్ల గ్రామం కిక్కిరిసిపోయింది. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో మూడు ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి వైద్యులు ప్రజలకు వైద్య సేవలు అందజేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ మహానంది ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 9న సాధారణ సర్వసభ సమావేశం



బొమ్మనహళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ సమావేశం ఈ నెల 9వ తేదీ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు బొమ్మనహాళ్ ఎంపీడీవో విజయభాస్కర్ తెలిపారు. ఈ సమావేశానికి బొమ్మనహాల్ మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు తప్పకుండా హాజరు కావాలన్నారు. మండలంలోని అన్ని శాఖ అధికారులు ఈ సమావేశానికి హాజరు కావాలని, రాని ఎడల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు.

## ఆదర్శ ప్రాథమిక పాఠశాల తనిఖీ

**మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప**



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : బడి పిల్లలకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప తెలిపారు. బుధవారం వజ్రకరూర్ బీసీ కాలనీలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ 2 తిమ్మప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని పరిశీలించారు. ప్రభుత్వ నిర్దేశిత మెనూ పాటించాలని, విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులకు సూచించారు. అనంతరం గ్యారెంటీ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయ బృందాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోపాఠశాలహెచ్.ఎం.సి.నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో జరిగిన శ్రీ దేవమ్మ జాతరకు తరలి వెళ్లిన కంబదూరు టిడిపి నాయకులు



కంబదూరు, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు, మేనల్లుడు కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ధర్మ తేజ, ఆహ్వానం మేరకు ఉరవకొండ నియోజకవర్గం రాకెట్ల గ్రామంలో శ్రీ శ్రీ దేవమ్మ జాతరకు హాజరై కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ను కలిసిన కంబదూరు టిడిపి నాయకులు మాజీ ఉపసర్పంచ్ షఫీ, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, మండలడీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, నారాయణస్వామి, బుడెన్ సాబ్, వెల్డర్ ఫయాజ్, కంబదూరు మండలం నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత కరెన్సీ నోట్లపై బిఆర్ అంబేద్కర్ ముఖచిత్రాన్ని ముద్రించాలి

**- ఎమ్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సావిత్రి చిన్న ఈశ్వరయ్య డిమాండ్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశానికి వెలకట్టలేని సేవలు అందించిన డా. బి.ఆర్ అంబేద్కర్ ముఖచిత్రాన్ని భారత కరెన్సీ నోట్లపై ముద్రించాలని ఎంహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాత్రి చిన్న ఈశ్వరయ్య మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని అంబేద్కర్ భవన్ లో ఎంహెచ్ పిఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. తొలుత నగరంలో ఎంహెచ్ పి ఎస్ నాయకులు జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి చిన్న ఈశ్వరయ్య మాదిగ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వందలాదిమంది ర్యాలీగా డప్పులు కొడుతూ ర్యాలీగా వెళ్లి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా స్థానిక సాయి నగర్ లోని అంబేద్కర్ భవన్ కు చేరుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూటు రామాంజనేయులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు సాత్రి చిన్న ఈశ్వరయ్య మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ భారత న్యాయవాది, ఆర్థికవేత్త రాజకీయ నాయకుడు



సామాజిక సంస్కర్త కుల వివక్షతకు వ్యతిరేకంగా, అంటరానితనాన్ని నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారన్నారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో కీలకపాత్ర పోషించిన భారత రాజ్యాంగ కమిటీకి అధ్యక్షత వహించారనీ, ఆయన మన దేశానికి మార్గదర్శి ఆయన సేవలు వెలకట్టలేనివని అటువంటి నాయకుని ముఖ ముఖచిత్రాన్ని భారత కరెన్సీ నోట్లపైన ముద్రించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ను డిమాండ్ చేశారు. కేవలం మాదిగలు మాత్రమే కాకుండా బహుజనలందరూ ముక్తకంఠముతో.. ఈ అంశంపై కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంహెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే రామతీర్థ, నాయకులు సామ్రాట్ మధు, చియ్యేడు నారాయణస్వామి, జిల్లా అధ్యక్షులు హెచ్. నాగన్న, సత్య సయి జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్, అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మన్నల సుబ్రహ్మణ్యం, వడ్డెర సంఘం నాయకుడు రామన్న, బలిజ సంఘం వెంకట్రాముడు, కుమ్మర సంఘం బాలు, ఎరికల సంఘం ప్రభాకర్ , సాకే రాజప్ప, హెచ్ సంజీవ రాయుడు, కడప రాజు, వరకూటి కాటిమయ్య, తాడిపత్రి హుస్సేన్, ఏసన్న, నల్లప్ప, కుళ్లాయప్ప, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టియు పదవ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన డిప్యూటీ డిఇఓ శ్రీనివాస్ రావు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** పదవ తరగతిలో మెరుగైన మార్కులు సాధించడానికి ఎస్ టి యు రాష్ట్ర అకడమిక్ కమిటీ రూపొందించిన పదవ తరగతి విద్యార్థుల కోసం ఎస్ ఎస్ సి స్టడీ మెటీరియల్ ను కస్తూర్బా నగరపాలక ఉన్నత పాఠశాల నందు దాత పి. రాధ సహకారంతో బుధవారం 165 మంది విద్యార్థినీ, విద్యార్థులకు జిల్లా డిప్యూటీ విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు సాధించడానికి నిష్ణాతుల చేత తయారు చేయబడిన ఈ స్టడీ మెటీరియల్ 100 మార్కుల సాధన కొరకు సంపూర్ణంగా ఉపయోగపడుతుందని, పేద విద్యార్థుల మెరుగైన ఫలితాలకోసం ఉచితంగా పంపిణీ చేసే ఎస్ టి యు స్టడీ మెటీరియల్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా స్టడీ మెటీరియల్ దాత ఉపాధ్యాయిని పి. రాధ ని డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని వాసుకి, దాత పి.రాధ, ఎస్ టి యు జిల్లా ప్రధాన




కార్యదర్శి రామాంజనేయులు, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ బి.ఫణి భూషణ్,గంగాధర్, యుగంధర్,నరసింహులు, మల్లికార్జున మాట్లాడుతూ.. ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, గతంలో ఈ స్టడీ మెటీరియల్ లో దాదాపుగా ఎక్కువ ప్రశ్నలు రావడం జరిగిందని,ఈ సంవత్సరం మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో ఈ స్టడీ మెటీరియల్ ను విద్యార్థులు చక్కగా సాధన చేసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులైన రామాంజులమ్మ, హైమావతి బాయి, రాధాలక్ష్మ, హిమబిందు, నారాయణ స్వామి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంఘ్ కృషి ఫలితంగా రైల్వే కార్మికులకు పదోన్నతులు.

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** దక్షణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ లో దీర్ఘకాలంగా పదోన్నతులకు నోచుకోని ఇంజనీరింగ్ విభాగం బ్రిడ్జి వింగ్ విభాగంలో పనిచేస్తున్న పలువురు కార్మికులకు రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కృషితో ఫలితంగా పదోన్నతులు కల్పిస్తూ సంబంధిత ఉత్తర్వులు జారీచేశారు. ఇంజనీరింగ్ విభాగం, బ్రిడ్జి వింగ్ లో టెక్నీషియన్ రివిటర్ కేటగిరీలో టెక్ –1 గా పనిచేస్తున్న కార్మికున్ని సీనియర్ టెక్నీషియన్ గా పదోన్నతి కల్పించారు. బ్లాక్ స్మిత్ టెక్ –1గా పనిచేస్తున్న మరో ఇద్దరుకార్మికులను సీనియర్ టెక్నీషియన్స్గా పదోన్నతులు కల్పించారుఅబశ్రీశ్రీ. టెక్–2 రివర్టర్గా పనిచేస్తున్న కార్మికున్ని టెక్నీషియన్ రివర్టర్ గ్రేడ్–1 గా పదోన్నతులు కల్పించారు.

### ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చు

**- తనిఖీ అధికారి విశ్వనాథ రెడ్డి**



**కనేకల్, మేజర్ న్యూస్ :** వాహనాలని నడిపేటప్పుడు డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అలా పాటించినప్పుడే ప్రమాదాలను నివారించ వచ్చునని మోటార్ వాహనాల తనిఖీ అధికారి విశ్వనాథరెడ్డి డ్రైవర్లకు సూచించారు. జాతీయ రహదారి రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి వై విశ్వనాథ రెడ్డి కణేకల్లు అంబేద్కర్ సర్కిల్ దగ్గర ఆటో డ్రైవర్లు ట్రాక్టరు డ్రైవేర్లతో మరియు ద్విచక్రవాహనం షోరూం యాజమాన్యులతో అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. దాదాపుగా 50మంది డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోటారు వాహనాల తనిఖీ అధికారి విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపటం వలన జరిగే ప్రమాదాల వివరాలు, ప్రమాదాలు జరుగుతున్న విధానాలు, జైలు శిక్షల గురించి తెలియజేసారు. అంతే కాకుండా ముఖ్యంగా యువత అతివేగం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న కణేకల్లు ఏఎస్ఐ శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలలో తలకు మరియు ఇతర ముఖ్యమైన శరీర భాగాలు గాయపడటం వాళ్ళ వాటి చికిత్య ఎంతో ఖర్చుతో కూడుకుందని చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకున్న యెడల చాలా మంది వికలాంగులుగా మారకుండా ఉంటారని తెలియజేశారు.

## ఆసుపత్రిలో రింగ్ మాస్టర్

▸▸ మొదటి పేజీ తరువాయి

**గతంలో అధికారికి నోటిలో నాలుకల వ్యవహరించాడు:**
ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అత్యంత అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారికి ఇతను తలలో నాలుకల వ్యవహరించాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అతను లక్షలు పోగు చేసుకోవడానికి ఇతను పూర్తి సహాయ సహకారాలను అందించాడని దీంతో అతనిపై తీవ్ర విమర్శలు వచ్చిన నేపథ్యంలో తప్పని పరిస్థితుల్లో అక్కడి నుంచి బదిలీపై ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చినట్లుగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల వ్యవహారం బట్టబయలు కాకుండా అత్యంత చాకచక్యంగా వ్యవహరించాడని విమర్శిస్తున్నారు. దీని కోసం అతను పెద్ద మొత్తంలో ఉన్నతాధికారులకు కూడా ముడుపులు అందించాడు అంటున్నారు. అతనిపై పెద్ద ఎత్తున నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనదారునికి తీవ్ర గాయాలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో గంగవరం గ్రామ సమీపము



నందు గుర్తు తెలియని వాహనం, ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో కళ్యాణ దుర్గం నియోజకవర్గం కురాకులపల్లితోట గ్రామానికి చెందిన హనుమంతరాయుడు తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. బంధువుల తెలిపిన వివరాల మేరకు కురాకులపల్లి తోట గ్రామానికి చెందిన హనుమంతరాయుడు విడపనకల్లు మండలం కొత్తకోట గ్రామానికి ఊరు జాతరకు వెళ్లి రాత్రి తిరుగు ప్రయాణంలో బెలుగుప్ప మండల పరిధిలోని గంగవరం గ్రామ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలైన అవడంతో కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని బంధువులు తెలిపారు.

## వి. కొత్తకోటలో ముగిసిన రెండు రోజుల ఉచిత వైద్య శిబిరం

**వైద్యాధికారి డాక్టర్ ఎం మస్రత్ జహా**




**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలోని వి కొత్తకోటలో మారెమ్మ దేవమ్మ దేవి జాతర (ఊరిదేవర) సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు రోజులు ఉచిత వైద్య శిబిరం బుధవారంతో ముగిసినట్లు వైద్యాధికారి డాక్టర్ ఎం మస్రత్ జహా తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మస్రత్ జహ మాట్లాడుతూ విడపనకల్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వి కొత్తకోటలో మారెమ్మ, దేవమ్మ దేవి జాతర సందర్భంగా ప్రజల సౌకర్యార్థం రెండు రోజులపాటు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా జలుబు, దగ్గు, ఆయాసం, కడుపు నొప్పి తదితర చిన్నపాటి ఆరోగ్య సమస్యలు ఉన్న బాధితులకు ప్రాథమిక వైద్యం అందించినట్లు తెలిపారు. అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేసి, వారికి అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ అమృత లత, చిన్న కంబయ్య, హెల్త్ అసిస్టెంట్ నూర్ మొహమ్మద్, ఏఎన్ఎం లు నాగమ్మ, జ్యోతి, తిరుమల దేవి, ఎం ఎల్ హెచ్ పి లు మౌనిక, సంధ్యారాణి, శారదమ్మ, ఆశా కార్యకర్తలు విజయశాంతి, రాజమ్మ, భాగ్యమ్మ, జ్యోతి, సులోచన, ఉల్లిగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల నివారణకు ఇమ్యునైజేషన్ కీలకం

**- సర్పంచ్ మోనాలిసా, వైద్యులు తేజస్వి, సర్దార్ వలి**

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** చిన్నారుల ఆరోగ్యానికి భరోసా ఇమ్యునైజేషన్ కీలకం అని సర్పంచ్ మోనాలిసా, వైద్యులు తేజస్వి, సర్దార్ వలి తెలిపారు. వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో



బుధవారం వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి ఆధ్వర్యంలో చిన్నారులకు, గర్భవతులకు టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా హాజరై మాట్లాడుతూ చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు వ్యాధుల నుంచి రక్షణ పొందెందుకు టీకాలు ఎంతో కీలకం అని టీకాల ద్వారా చిన్నారులు అనేక ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ పొందుతారని అవగాహన కల్పించారు. టీకాల షెడ్యూల్ను తప్పకుండా పాటించాలని, ఆలస్యం చేయకుండా సమయానికి టీకాలు వేయించుకోవాలని సూచించారు. వజ్రకరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు తేజస్వి, సర్దార్ వలి, వైద్య సిబ్బంది అనునిత్యము ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్యపరమైన ఎలాంటి సమస్యలనైనా పరిష్కరిస్తున్నట్లు గుర్తు చేశారు. రాత్రి సమయాల్లో నార్మల్ డెలివరీలు అందుబాటులో ఉన్నట్లు గుర్తు చేశారు. ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, ప్రజలందరూ ఆరోగ్య సేవలు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మదేవి, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు సుశీలమ్మ, నాగ శంకర్, ఎంఎల్ హెచ్పి భారతి, ఏఎన్ఎమ్ లు లక్ష్మ, రాజేశ్వరి, ఆశా వర్కర్లు ఆనందలక్ష్మ, మేరమ్మ, మాధవి, కళావతి, ప్రభావతి, గర్భిణీ స్త్రీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దర్గా హొన్నూరులో తాగునీటి సమస్య

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం దర్గా హొన్నూర్ లో మూడు రోజుల నుంచి తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎవ్వరు పట్టించుకోకపోవడంతో టిడిపి నాయకుడు జోక్యం చేసుకొని బుధవారం మరమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టారు. టిడిపి నాయకుడు ముక్కన్న పట్టుదలతో వాల్ పనిచేయలేదంటే ముగ్గురు మనుషులతో మరమ్మత్తు పనులు చేపట్టారు.



## కళ్యాణదుర్గం ఎమ్మెల్యేని కలిసిన కేపి



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం శాసనసభ్యులు సురేంద్రబాబును రాకెట్ల గ్రామంలో ఊరుదేవర కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేని దర్గా, హొన్నూర్ టిడిపి సీనియర్ నాయకుడు కేపీ వన్నూరు స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో ఓబుల రెడ్డి, భీమప్ప, శ్రీరాములు, చెన్నప్ప, బసప్ప తదితరులు ఉన్నారు.



## ప్రజలను చైతన్యపరచేది వార్తా పత్రికలే!!

### క్యాలెండర్ ఆవిష్కరణలో ఎంపీపీ విద్యావతి

**రాయదుర్గం రూరల్, మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారిధిగా ఉంటూ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు, ఆచరించే విధానాల గురించి ప్రజలకు తెలియజేసి, ఆ ప్రజలను చైతన్యపరిచేది వార్తా పత్రికలేనని ఎంపీపీ విద్యావతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం తన చాంబర్ లో బుధవారం ఆమె నేటి దినపత్రిక "సూర్య" క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకునే అనాలోచిత నిర్ణయాలు, అధికారులు చేసే తప్పులను ఎప్పటికప్పుడు చూపిస్తూ, పాలన సక్రమ మార్గంలో సాగే విధంగా వార్తాపత్రికలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. పాత్రికేయులు కూడా ధైర్యంగా ప్రభుత్వాలు, అధికారులు చేసే తప్పులను ఎత్తి చూపి, తమ వంతు పాత్ర పోషించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భర్త రేకులకుంట శివారెడ్డి, వైఎస్సార్సీపీ మండల కార్యదర్శి చదం గొల్లలదొడ్డి గోవర్ధన్, ఉడేగోళం సొసైటీ మాజీ అధ్యక్షులు వడ్రహొన్నూరు భీమన్న, కొంతానపల్లి సర్పంచ్ విశ్వనాధ్ రెడ్డి, బీఎన్ హళ్లి అయ్యప్ప, ఉడేగోళం అమరేష్, మెచ్చిరి చంద్ర, నాగరాజు, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్ నాగముద్దయ్య




**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, అనంతపురం నాగమద్దయ్య మరియు అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్, అనంతపురం శ్రీరామ్ కంబదూర్ స్టేషన్ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించి, పెండింగ్ కేసులు ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ వేయాలని సూచించారు మద్యము దుకాణం లో అమ్మకాలు సురక్ష అప్ ద్వారా చేయాలని, అలాగే పండుగ సందర్భంగా కర్ణాటక మద్యము రాకుండా చూడాలని, నాటుసారాయి అరికట్టాలని సూచించారు. ఎక్స్చేంజ్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న ఫ్లెక్సీ బోర్డు తొలగించండి

### టౌన్ ప్లానింగ్ అధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన మహేష్











**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అనంతపురం కమలానగర్ లో షాప్ నిర్వాహకులు రోడ్డుకి అడ్డంగా ఫ్లెక్సీ బోర్డు ఏర్పాటు చేసుకుని ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని స్థానిక షాపు యజమాని మహేష్ టౌన్ ప్లానింగ్ అధికారి అంజలి కి ఫిర్యాదు చేశారు. వెంటనే నగరపాలక సంస్థ లో అధికారులు వచ్చి రోడ్డుకు ఉన్న ఫ్లెక్సీలు బోర్డులు తొలగించారు. మరోసారి ఇలాగే బోర్డులు ఏర్పాటు చేసి కాలువలపై రోడ్లపై ఇలా ఏర్పాటు చేస్తే షాపులు సీజ్ చేస్తామని, పునరావృతవైతే పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చి కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ అంజలి హెచ్చరించారు.






## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీడీవో ఎస్సై

### సూర్య నేటి దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన పలువురు

**గుమ్మఘట్ట,మేజర్ న్యూస్ :** సూర్య దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను గుమ్మఘట్ట ఎస్సై చిన్న రాయుడు, ఎంపిడిఓ జయరాములు ఏపిఓ సూరేష్ ఏవో హనుమంతప్ప, చేతుల మీదుగా బుధవారం 2026 జనవరి ఏడవ తేదీన ఆవిష్కరించారు. మాట్లాడుతూ నేటి దినపత్రిక దినపత్రిక నిజాన్ని నిర్భయంగా ప్రచురణ సంస్థ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిస్తూ ప్రజల పక్షన ప్రశ్నించే గొంతు గా సూర్య నేటి దినపత్రిక దినపత్రిక ప్రతి రోజు పాఠకులకు అందుబాటులో ఉంటూ నూతన సంవత్సరానికి 2026 కు రూపొందించిన నూతన క్యాలెండర్ ఎంతో ఆకర్షణీయంగా, అద్భుతంగా రూపొందిందని ప్రశంసించారు. ప్రజలలో అవగాహన కల్పించడంలో, సమాజహిత కార్యక్రమాలకు దోహదపడేలా క్యాలెండర్ ఉండటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిన్న రాయుడు, ఎంపిడిఓ జయరాములు , పోలీసులు అనిల్, గంగాధర,ఏఓ, హనుమంతప్ప, ఏపీవో సురేష్ బాబు,రాజసింహ, రామంజి,మరియు పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు దుర్గాప్రసాద్, లింగరాజు, రంగారెడ్డి, సిబ్బంది , ఓబులేష్ మహేష్ ,తదితరులు పాల్గొన్నారు





## దేవమ్మ జాతరకు ప్రముఖులతో కిటకిటలాడిన రాకెట్ల

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా దేవినేని కుటుంబ సభ్యులు దేవినేని మోహన్, దేవినేని నవీన్, దేవినేని ధర్మతేజ, దేవినేని అవినాష్ మాట్లాడుతూ 100సంవత్సరాల క్రితం జరిగిన దేవమ్మ జాతర మళ్లీ జరగడం మా అదృష్టమని, మా ఆహ్వానానికి జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు పారిశ్రామికవేత్తలు ఎమ్మెల్యేలు, ఎంపీలు నాయకులు పాల్గొనడంతో జిల్లాలో మా కుటుంబాన్ని ఆదరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు రుణపడి ఉంటామని దేవినేని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. భారీగా వచ్చిన ప్రజలకు దేవినేని కుటుంబ సభ్యులు చూపిన విశ్వాసాన్ని ఎన్నటికీ మరువలేమని ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ప్రతి గ్రామాల నుండి ప్రజలు రైట్ల దేవమ్మ జాతరకు తండోపతండాలుగా తరలివచ్చారు.

## ఈ నెల 9న టెంకాయల వేలం

**గుత్తి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తొండపాడు గ్రామంలో వెలిసిన శ్రీ బోలికొండ రంగనాథ స్వామి దేవాలయ ఆవరణలో ఈ నెల 9న టెంకాయల వేలం సప్లయర్స్ సామాన్లు బాడుగకు సంబంధించి బహిరంగ వేలాన్ని నిర్వహిస్తున్నట్లు ఈవో సాకేతపురం శోభ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈవో తెలియజేస్తూ దేవదాయ శాఖ పర్యవేక్షణలో ఈ నెల 9న ఉదయం 10 గంటలకు రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలతో పాటు ఏడాది దాకా టెంకాయలు విక్రయాల అదేవిధంగా సంవత్సరం సప్లయర్ సామాన్లు బాడుగకు ఇచ్చుకొనుటకు ఈ బహిరంగ వేలానికి చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గలవారు బ్రహ్మోత్సవాలతో పాటు ఏడాది వరకు టెంకాయల కొరకు రూ.50వేలు డిపాజిట్ చెల్లించాలని వీటితోపాటు సప్లై సామాన్లు బాడుగకు ఇచ్చుకొనుటకు రూ.50వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలియజేశారు. అంతేకాకుండా వేలను దక్కించుకున్న వారు డిపాజిట్ పోను మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి రసీదు పొందగలరని పేర్కొన్నారు దేవదాయ శాఖ నిబంధనలను పాటించాలన్నారు. లేనిపక్షంలో వేలాన్ని రద్దు పరుస్తున్నట్లు వారు హెచ్చరించారు.



**బ్రహ్మోత్సవాల లగ్నపత్రిక విడుదల :** ఈ నెల 26 నుండి శ్రీ బోలికొండ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం లగ్నపత్రికను విడుదల చేశారు. దేవదాయ శాఖ అధికారి శోభ. మాజీ ఆలయ కమిటీ చైర్మన్ రంగస్వామి రెడ్డి యాదవ్ ఆధ్వర్యంలో అర్చకులు రవి స్వామి లిఖిత్ శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 26 న ప్రారంభమవుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు దేవదాయక సిబ్బంది రామకృష్ణ, బాలుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూడవరోజు కొనసాగిన ఎస్కేయు ఇంటర్ కాలేజ్ కళాశాలల క్రికెట్ టోర్నమెంట్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్డిటి క్రీడా మైదానంలో ఎస్వి కళాశాల నిర్వహిస్తున్న ఎస్కెయూ ఇంటర్ కాలేజిట్ క్రిట్ టోర్నమెంట్ బుధవారం మూడవ రోజు కొనసాగాయి. ఉదయం _టిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాయదుర్గం వివేకానంద డిగ్రీ కళాశాల, ధర్మవరం మధ్య జరిగిన పోరులో_టిఎస్ జట్టు అత్యుత్తమ ఆటతీరుతో వివేకానంద డిగ్రీ కళాశాల జట్టును ఓడించి నాలుగు వైట్ల తేడాతో విజేతగా నిలిచింది.ఇందులో మంజు 16 బంతులకు గాను 19 పరుగులు సాధించారు. వంశీ 3 ఓవర్లలో 9 పరుగులు ఇచ్చి 3 వైట్లు సాధించాడు. మధ్యాహ్నం జరిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనంతపురం , ఎస్కేపి డిగ్రీ కళాశాల గుంతకల్ మధ్య జరిగిన పోరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అనంతపురం జట్టు అత్యుత్తమ ఆటతీరుతో ఎస్కేపి డిగ్రీ కళాశాల గుంతకల్ 61 పరుగులతో తేడాతో ఓడించింది. ఇందులో బాట్స్మన్ మురళి 15 బంతులకు గాను 19 పరుగులు సాధించారు. బౌలర్ చైతన్య 2.5 ఓవర్లకు గాను 4 వైట్లు సాధించారు. యస్వీ డిగ్రీ కళాశాల అనంతపురం , బ్లూ మూన్ డిగ్రీ కళాశాల కదిరి మధ్య జరిగిన పోరులో యస్వీ డిగ్రీ కళాశాల అనంతపురం జట్టు అత్యుత్తమ ఆటతీరుతో బ్లూ మూన్ డిగ్రీ కళాశాల కదిరి జట్టును ఓడించి ఎనిమిది వైట్ల తేడాతో విజేతగా నిలిచింది.ఇందులో ఎం. భువనేశ్వర్ 31 బంతులకు గాను 38 పరుగులు సాధించారు. ప్రశాంత్ 18 బంతులకు గాను 32 పరుగులు సాధించారు. స్వామి వివేకానంద డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం, యస్ యస్ జి యస్ గుంతకల్ మధ్య జరిగిన పోరులో యస్ యస్ జి యస్ గుంతకల్ జట్టు అత్యుత్తమ ఆటతీరుతో స్వామి వివేకానంద డిగ్రీ కళాశాల కళ్యాణదుర్గం జట్టును ఓడించి 55 పరుగుల తేడాతో విజేతగా నిలిచింది. సప్తగిరి డిగ్రీ కళాశాల హిందూపూర్ , ఎస్కెయూ మధ్య జరిగిన పోరులో ఎస్కెయూ జట్టు అత్యుత్తమ ఆటతీరుతో సప్తగిరి డిగ్రీ కళాశాల హిందూపూర్ జట్టును ఓడించి 9 వైట్ల తేడాతో విజేతగా నిలిచింది.ఇందులో శాంతన్ 14 బంతులకు గాను 18 పరుగులు సాధించారు. అలాగే వెంకీ 30 బంతులకు గాను 17 పరుగులు సాధించారు.ఈ కార్యక్రమంలో ఎస్కెయూ రెక్టర్ వెంకట్ నాయుడు ,సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డు ఎస్కెయూ డా.బి.జెస్సీ,కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ ఏవో.ఎ. శ్రీనాథ్ ఫిజికల్ డైరెక్టర్లు యం.శ్రీనివాసులు నాయక్, యం.రామ్మోహన్, బి.ఆనంద్, శ్రీరామ్, జయరాం, నరసింహాచారి , క్రీడాకారులు పాల్గొన్నారు.



## నిబంధనలకు వ్యతిరేకంగా వెళ్లడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయి.. ఎంపీ పార్థసారథి..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** ద్విచక్ర వాహనదారులు నిబంధనలకు వ్యతిరేకంగా వెళ్లడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని హిందూపురం పార్లమెంటు సభ్యులు పార్థసారథి పేర్కొన్నారు. జాతీయ రహదారుల భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లోని సత్యమ్మ ఆలయం వద్ద బుధవారం ఉదయం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ర్యాలీని కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ లతో కలిపి ఎంపీ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలలో ప్రయాణిస్తున్న వారు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడంతో పాటు ముగ్గురు వ్యక్తులు ప్రయాణం చేయడం, నిబంధనలకు వ్యతిరేకంగా వెళ్లడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ఈ ప్రమాదాల వల్ల చాలామంది మరణిస్తూ పెద్ద సంఖ్యలో వికలాంగులు అవుతున్నారన్నారు. అధికారులు నిర్దేశించిన నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చునని, ప్రమాదాల నివారణకు అందరూ నిబంధనలో పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అధికారులు విద్య గిరి వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి కరుణాసాగర్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ కు దేవేంద్ర నాయక్ ఎంపిక



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** అనంతపురం ఆర్ట్స్ కళాశాల జియాలజీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆర్. దేవేంద్ర నాయక్ ఈ నెల 27 నుంచి ఐదు రోజులపాటు చెన్నైలో నిర్వహించబడుతున్న ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ కు ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది.

కార్యక్రమాల సందర్భంగా వివిధ రాష్ట్రాల యువతతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలు, ఆహారోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి ఉపన్యాసాలు, వర్క్‌షాప్‌లలో పాల్గొంటారు. అలాగే జాతీయ సమైక్యతను ప్రతిబింబించే కార్యక్రమాలతో పాటు హోస్ట్ రాష్ట్రపు వారసత్వం, పాలన, పర్యాటక విశేషాలను తెలుసుకుంటారు. ఈ ఎంపిక పట్ల ఆర్. దేవేంద్ర నాయక్ ను కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. పద్మశ్రీ, జియాలజీ విభాగ అధ్యాపకులు లక్ష్మి నారాయణ, నాగలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఎం. విష్ణు ప్రియ, నాగభూషణ్, డా. బ్రిందా హృదయపూర్వకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఆయన ఇలాంటి మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షంచారు.

## రాష్ట్ర శాసన మండలి చైర్మన్ మోసెస్ రాజుకు సన్మానం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ మోసెస్ రాజు బుధవారం సోమందేపల్లి మాజీ ఉపసర్పంచ్ యు.డి.కుల్లాయప్ప నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా నే ఆ మాజీ సర్పంచ్ వారి నివాసంలో తేనేటి విందును శాసనమండలి చైర్మన్ స్వీకరించారు. అనంతరం శాసన మండలి చైర్మన్ ను మాజీ సర్పంచ్ పూలమాలలు వేసి దృశ్యాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కృష్ణమూర్తి



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** నంబులపూలకుంట మండల ఎస్ఐగా పి. కృష్ణమూర్తి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఎస్సై కృష్ణమూర్తికి పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. దర్పంగా పోతన ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్ల తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులపై తక్షణం స్పందించి బాధితులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు.

# బాల్య వివాహ రహిత రెవెన్యూ డివిజన్‌గా కదిరిని తీర్చిదిద్దుదాం

– ఆర్డీవో వివిఎస్ శర్మ



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఏపీ ఎన్జీవో హాల్ నందు బుధవారం కదిరి రెవెన్యూ డివిజన్ లోని బాల్యవివాహ నిరోధక అధికారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమానికి వివిఎస్ శర్మ ఆర్డిఓ అధ్యక్షతన శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వివిఎస్ శర్మ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగునికి ప్రభుత్వం నిర్ణయించిన జాబ్ చార్ట్ అనేది ఉంటుంది. కుటుంబ బాధ్యత ఉంటుంది, మరొకటి ముఖ్యమైంది. సామాజిక బాధ్యత అదిఎప్పుడైతే మనం పరిపూర్ణంగా పనిచేస్తాము మన ఉద్యోగ సమయంలో ఎక్కువ తృప్తిని ఇచ్చేది కూడా సమాజానికి మనం ఎంతవరకు దోహద పడ్డాం అనేదే కీలక మైనదన్నారు. కావున దయచేసి మండల స్థాయిలోని తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈవోలు, మున్సిపల్ కమిషనర్, అధికారులు బాల్య వివాహాలు మీ దృష్టికి వస్తే దయచేసి నిరోధిం చాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 తెలియజేస్తూ నిలుపుదల చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా గ్రామ స్థాయిలో ఉన్నటువంటి వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, మహిళా పోలీ సులు గ్రామ స్థాయిలో ఉన్నటువంటి వాళ్లు బాల్య వివాహలు నిరోధక అధికారులుగా జీవో ఎంఎస్ నెంబర్ 31 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో బాల్య వివాహ నిర్మూలించాలని తెలియ జేశారు. ఈ సందర్భంగా మహేష్, డిసిపి వారు మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 31, 39 వాటి గురించి క్లుప్తంగా అందరి మండల స్థాయి గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక అధికారులకు తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా కిషోర్ వికాసం – నో బ్యాక్ డే అనే కార్యక్రమం కలెక్టర్ ఆదేశాలతో ప్రతి శనివారం నిర్వహించడం జరుగుతుంది. ప్రతి శనివారం రోజున పాఠశాల నందు కిషోర్ వికాసంలోని 12 అంశాల గురించి చర్చించి బాలల యొక్క ఎదుగుదలకు వారి కలలకు ఆశయాలకు, భవిష్యత్తుకు మనందరి సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి సిడిపిఓ రాధిక, నల్లచెరువు సిడిపిఓ వెంకటలక్ష్మి, శ్రీమతి వెంకటలక్ష్మి, డిసిపిఓ మహేష్, ప్రొటెక్షన్ అధికారులు నాగలక్ష్మి, మురలీధర్, కదిరి రెవెన్యూ డివిజన్ లోని తాసిల్దార్, ఎంపీడీవోలు, ఎంఈఓ లు ఐసిడిఎస్ సూపర్వైజర్లు, వనజాక్ష, శివ లతా ఆనంద్ తేజస్విని, వీఆర్వోలు, మహిళా పోలీసులు, పంచాయతీ సెక్రటరీ లో పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో డిషుం డిషుం

**శానిటేషన్ వర్కర్ పై కాంట్రాక్టర్ దాడి**

**కాంట్రాక్టర్ పై శానిటేషన్ వర్కర్ దాడి చేశారని ఆరోపణ**

**పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయతీ**

**అనంతపురం, మేజర్ న్యూస్:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో బుధవారం సాయంత్రం నల్లమ్మ అనే శానిటేషన్ వర్కర్ పై శానిటేషన్ కాంట్రాక్టర్ సంబంధించిన సూపర్వైజర్ దాడికి పాల్పడినట్లుగా శానిటేషన్ వర్కర్లు తీవ్ర స్థాయిలో ఆందోళనను వ్యక్తం చేశారు. విధులకు హాజరు కావద్దని చెప్పినా వినకుండా విధులకు హాజరైనందుకు ఒక్కసారిగా ఆమెపై దాడికి పాల్పడినట్లుగా వారు ఆరోపించారు. శానిటేషన్ సూపర్వైజర్ కూడా వర్కర్లు తమపై దాడికి పాల్పడినట్లుగా ఆరోపించారు. దీంతో ఇరు వర్గాలు అనంతపురం నగరంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్కు పంచాయతీకి చేరుకున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శానిటేషన్ వర్కర్లు కాంట్రాక్టర్ మధ్య తరచు ఘర్షణలు కొట్లాటలు దాడులు ప్రతి దాడులు పెద్ద ఎత్తున చోటుచేసుకుంటున్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలో రోజుకు ఒక్కటన్న ఘర్షణ జరగక మానడం లేదు. నిత్యం ఘర్షణలతో ఆసుపత్రి ప్రాంగణం అత్యంత దౌర్భాగ్యంగా తయారైంది. దీనిపై పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి




**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** పెద్ద వడుగూరు మండల కేంద్రంలో దివాకర్ రెడ్డి కళ్యాణ్ మండపంలో బుధవారం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి మీది హక్కు మీది అయినప్పుడు పాసుపుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలు ఎందుకని ప్రశ్నించారు. వైసిపి పాలనలో రీసర్వేల పేరుతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ ఫోటోలు ఉండేవని అన్నారు కూటమి ప్రభుత్వం మళ్లీ భూముల రిసర్వ్ చేసి తప్పులను సరిదిద్ది ప్రభుత్వ రాజముద్రలతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేసిందని తెలిపారు అందు వలన మీ భూమి పత్రాలపై మీ ఫోటోలు మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం రీసర్వే పూర్తయిన గ్రామాల రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పాసుపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఉషారాణి రెవెన్యూ సిబ్బంది,మండల టిడిపి నాయకులు, చిన్నవడుగూరు దివాకర్ రెడ్డి మండల కన్వీనర్ నాగేష్ రెడ్డి, బాలచంద్రారెడ్డి కేశవరెడ్డి బిఎస్పి నాగేష్ రాజు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి బుధవారం పెనుగొండ పట్టణం లోని ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును పంపిణీ చేశారు. గోనుగుంట లక్ష్మిదేవి కి మంజూరైన రూ. 7,28,354 రూపాయల చెక్కును బాధితురాలికి అందించడం జరిగిందన్నారు. సందర్భంగా వారి కుటుంబ కుటుంబ సభ్యులు ఎంపీ పార్థసారథి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాఠశాలలు,కళాశాలల సమీపంలో పొగాకు విక్రయాలు చేపడితే కఠిన చర్యలు



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్యసాయి జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల సమీపంలో సిగరెట్లు, పొగాకు విక్రయాలు వంటివి చేపడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరించారు. పోలీసు,ఆరోగ్యశాఖ కలిసి ప్రజా ప్రదేశాల్లో పొగతాగడాన్ని, పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తుల విక్రయాలను పూర్తిగా నియంత్రించేందుకు కఠిన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. సిగరెట్లు ఇతర పొగాకు ఉత్పత్తుల నియంత్రణ చట్టంఉ2003 (జూఫూూ)ను సమర్థవంతంగా అమలు చేయడానికి గాను పుట్టపర్తి పోలీసు అధికారులందరికీ జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం (చీజూ), ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ సహకారంతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఎస్హెచ్ఎఫ్ సీనియర్ మేనేజర్ ప్రమోద్ కుమార్, జూఫూూ చట్టంపై అవగాహన కల్పించారు. పోలీసు అధికారులు పొగాకు వ్యతిరేక పోరాటంలో భాగస్వాములు అవుతామని ప్రతిజ్ఞ చేశారు. "పొగాకు వినియోగం కారణంగా ప్రతి సంవత్సరం రాష్ట్రంలో సుమారు 48 వేల మంది మరణిస్తున్నారని, ఈ జూఫూూ శిక్షణ ద్వారా చట్టాన్ని మరింత కఠినంగా అమలు చేసి చట్ట ఉల్లంఘనలకు పాల్పడే వారిపై జరిమానాలు విధించాలని అన్ని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. చట్టం సెక్షన్ 6(ఎ) ప్రకారం విద్యాసంస్థల నుండి 100 గజాల (300 అడుగులు) పరిధిలో పొగాకు విక్రయం పూర్తిగా నిషేధితం అన్నారు. పెద్దలు పొగాకు అలవాటుకు లోనయ్యి ఉండవచ్చు కానీ, మన పిల్లలను ఈ వ్యసనాల నుండి కాపాడటం మన బాధ్యత" అని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఫైరోజా బేగం మాట్లాడుతూ, "నోటి మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్లలో 90 శాతం పొగాకు వినియోగం వల్లే వస్తున్నాయన్నారు. పోలీసులు తీసుకునే చర్యలు ఆంధ్రప్రదేశ్‌లోని వైద్యులందరి సమిష్టి కృషికంటే ఎక్కువ ప్రాణాలను కాపాడగలవన్నారు. రాష్ట్రంలో 15 ఏళ్లు పైబడిన వారిలో 20 శాతం మంది పొగాకు ఉత్పత్తులను వినియోగిస్తున్నారనీ, ఆందోళనకరంగా ప్రతిరోజూ 250 మందికి పైగా పిల్లలు పొగాకు అలవాటు ప్రారంభిస్తున్నారన్నారు. జువెనైల్ జస్టిస్ చట్టం సెక్షన్ 77 ప్రకారం పిల్లలకు మద్యం, మత్తు పదార్థాలు లేదా పొగాకు ఉత్పత్తులు అందించిన వారిపై గరిష్టంగా 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని అధికారులు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్లలో 'పొగతాగడం నిషేధం' బోర్డులు తక్షణమే ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జూఫూూ చట్టం సెక్షన్ 4 ప్రకారం ప్రజా ప్రదేశాల్లో పొగతాగడం పూర్తిగా నిషేధించబడిందన్నారు.

# గొట్లూరులో కందుల కొనుగోలు కేంద్రం

**- ప్రారంభించిన హరీష్ బాబు**



శ్రీ సత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో ఖరీఫ్ఉ2025 పంట కాలానికి సంబంధించిన కందులు కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., రైతులు పండించిన ప్రతి గింజకు న్యాయం జరగాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాలు రైతులకు బలమైన భరోసాగా నిలుస్తున్నాయని అన్నారు. అధికారులు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, కంది కొనుగోలు మరియు విత్తన సేకరణ ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలు లేకుండా పూర్తి చేయాలని స్పష్టంగా ఆదేశించారు. ప్రభుత్వం ఖరీఫ్ఉ2025 పంట కాలానికి కందుల కొనుగోలు కోసం కనీస మద్దతు ధరను క్వింటాలుకు ?8,000గా నిర్ణయించిందని తెలిపారు. ప్రతి రైతు నుండి ఒక ఎకరాకు గరిష్టంగా 4.25 క్వింటాల వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతుకు ఎకరాల పరిమితి ఏదీ లేదని స్పష్టం చేశారు. కందుల సేకరణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ నిర్దేశించిన కనీస నాణ్యత ప్రమాణాలను రైతులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ పర్యవేక్షణలో, రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తోందని తెలిపారు. రైతులు ఈ అవకా శాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, మధ్యవర్తుల చేత మోసపోవద్దని హరీష్ బాబు సూచించారు. హంద్రీఉనీవా_నాల్ నుంచి పీఏబీఆర్ రిజర్వాయర్‌కు నీటిని తరలించి, అక్కడి నుంచి ధర్మవరం రూరల్, బత్తలపల్లి, తాడిమర్రి మండలాలకు సాగునీరు అందించే దిశగా అధికారులు పలుమార్లు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేశారని పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, సాగునీటి భరోసా, పారదర్శక పాలన ఉ ఇవే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని, రైతు సంక్షమమే ప్రభుత్వ ప్రధాన అజెండా అని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆజాద్ బాబు, గ్రామ కమిటీ సభ్యులు నారాయణస్వామి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా హయాంలోనే గ్రామాల అభివృద్ధి

**- మండల తెదేపా నాయకులు**

**-మరూరులో సీసీ రోడ్లకు భూమి పూజ**



రాప్తాడు మేజర్ న్యూస్ : తెలుగుదేశం కూటమి ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని మండల తెదేపా నాయకులు కన్వీనర్ కొండప్ప ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు సహకార సంఘం అధ్యక్షుడు గోపాల్ అన్నారు . బుధవారం మండల పరిధిలోని మరూరులో ఎంపీడీవో విజయలక్ష్మ తెదేపా నాయకుల ఆధ్వర్యంలో 18 లక్షలతో నిర్మించే సిసి రహదారులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ గడచిన వైకాపా ప్రభుత్వంలో గ్రామంలో ఒక్క సిసి రోడ్డు నిర్మించిన పాపాన పోలేదని హంగు ఆర్భాటాలతో వైకాపా ప్రభుత్వం పాలన సాగించిందని అన్నారు తెదేపా కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత పల్లెలకు పండగ వచ్చిందని ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కేశవ , మేనక , వెంకటేష్, సూరి , మాజీ డీలర్ నారాయణస్వామి, ఉమాపతి , డీలర్ సూరి అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లిలో పట్టాదార్ పాసు పుస్తకాలు పంపిణీ



గోరంట్ల, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూములు రీ సర్వే అనంతరం నూతనంగా మంజూరు చేసిన పట్టాదార్ పాసుపుస్తకాలను మండలంలోని పాలసముద్రం పంచాయతీ కాటేపల్లి గ్రామంలో బుధవారం నాడు గ్రామసభ ఏర్పాటు చేసి అర్హులైన రైతులకు భూముల పాసుపుస్తకాలు రెవిన్యూ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోము శేఖర్, గోరంట్ల సర్పంచ్ సరోజ నాగేనాయక్, జిల్లా కార్యదర్శి నరేష్, పాలసముద్రం సహకార సంఘం అధ్యక్షులు బెల్లల్ల చెరువు చంద్ర, మాజీ సర్పంచ్ నీడిమామీడప్ప తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర బీసీ సంక్షమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి యస్ సవితమ్మ ఆదేశాల మేరకు కాటేపల్లి గ్రామంలో రీసర్వేకు సంబందించిన పాసుబుక్స్ కాటేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభ ద్వారా నూతన పాసు పుస్తకాలను అర్హులైన రైతులకు అందజేయినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో 5 మ్యాన్ కమిటీ సభ్యులు గంగాధర్ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి యాదవ్, సుబ్బరెడ్డి, మాజీ బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మనారాయణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఉత్తమరెడ్డి, పంచాయతీ అధ్యక్షులు జయచంద్రారెడ్డి, మనోహర్, సహకార సంఘం అధ్యక్షులు జయచంద్ర, మూర్తి, గంగాధర్, మల్లిఖార్జున, డీలర్స్ సుధాకర్, ప్రసాద్, ఇర్షద్, కాటేపల్లి అంజి, పసుపులేటి శ్రీనివాసులు, ప్రతాప్ నాయుడు, చలం, భాస్కరరెడ్డి, మేధర శ్రీనివాసులు, అంజి, ప్రకాష్, క్లస్టర్ ఇంచార్జ్ రోహిత్, గంగంపల్లి సుబహన్, శ్రీశైలం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రజాపురం గ్రామ సమీపంలో 67వ జాతీయ రహదారిపై బుధవారం ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న సంఘటనలో ముని(37) అక్కడికక్కడే మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. గుంతకల్లు మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన ముని మరో వ్యక్తి ములకలపెంట గ్రామంలో జరిగిన జాతరకు వెళ్లి తిరిగి ద్విచక్ర వాహనంపై స్వగ్రామమైన నాగసముద్రం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఈ విషయం తెలుసుకున్న గుత్తి ఎస్సై సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరిశీలించారు. అనంతరం గాయపడిన వ్యక్తిని గుత్తి ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్ట్ నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని ప్రమాదానికి గురైన లారీని అదుపులోకి తీసుకున్నారు.

## తాడిమర్రి మండలంలో యూరియా పంపిణీ



తాడిమర్రి మేజర్ న్యూస్ :- మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో బుధవారం రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఇటీవల యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం నుంచి సరఫరా అయిన యూరియాను రైతులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రానికి మొత్తం 200 యూరియా బ్యాగుల స్టాక్ అందింది. ప్రతి రైతుకు న్యాయంగా ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు.శేఖర్ నాయక్ మాట్లాడుతూ, రైతులు తమ భూమి వివరాలు మరియు ఈ-క్రాప్ నమోదు ఆధారంగా మాత్రమే యూరియా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొని పంపిణీ ప్రక్రియను పర్యవేక్షంచారు. యూరియా అందడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం మరియు వ్యవసాయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి విద్యార్థి పదిలో ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యం

**వినూత్న రీతిలో విద్యార్థి ఇంటికి వెళ్లి పరిశీలించిన ఎంపీడీవో,ఎంఈఓ..**



రామగిరి మేజర్ న్యూస్: పదో తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 100 డేస్ యాక్షన్ ప్లాన్ ను అమలు చేస్తోంది. ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశం ప్రతి విద్యార్థి పదిలో మంచి ఫలితాలను సాధించాలనే లక్ష్యంతో అమలు చేయడం జరుగుతోంది అని రామగిరి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం రామగిరి మండల ఎంపీడీవో గంగావతితో కలసి రామగిరి మండలంలోని శ్రీహరిపురం గ్రామంలో 10వ తరగతి విద్యార్థుల ఇంటికి వెళ్లి 100 డేస్ యాక్షన్ ప్లాన్ వివరాలను గూర్చి విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. అలాగే 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా హెూం స్టడీ ను ఆయన పరిశీలించారు.అలాగే విద్యార్థుల తల్లిదండ్రులతో విద్యార్థి యొక్క ప్రగతిని గూర్చి చర్చించారు.

## యోగి వేమన విగ్రహం ఊరేగింపు

**రెడ్డి కులస్తులు బైక్ ర్యాలీ**



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలో రెడ్డి కులస్తులు నూతనంగా ఏర్పాటు చేస్తున్న యోగి వేమన విగ్రహ ప్రతిష్టలో భాగంగా బుధవారం నాడు యోగి వేమన విగ్రహం గోరంట్లకు చేరుకోవడంతో స్థానిక రెడ్డి కులస్తులు హర్షం వ్యక్తం చేస్తూ యోగి వేమన విగ్రహానికి స్వాగతం పలుకుతూ కదిరి హిందూపూరం ప్రధాన రహదారిలోని విజయ్ కుమార్ పెట్రోల్ బంక్ నుంచి యోగి వేమన విగ్రహాన్ని పురవీదుల్లో ఊరేగిస్తూ వేమన విగ్రహం ఏర్పాటు చేస్తున్న రెవిన్యూ కార్యాలయం సర్కిల్ వరకు రెడ్డి కులస్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు. పెద్దఎత్తున బాణాసంచా పెల్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న రెడ్డి కులస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## షో, పే, యాప్ పేరిట సైబర్ ఉచ్చు!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మరో కొత్త మోసానికి తెరలేపారు. 'షోపే' అనే యాప్ పేరుతో అమాయకులను ఆకర్షిస్తూ, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభాల ఆశ చూపి భారీగా డబ్బులు కొల్లగొడుతున్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా గత వారం రోజులుగా ఈ యాప్ నిరుద్యోగులకు ఎరగా మారింది.ఈ యాప్‌లో వెయ్యి రూపాయలు ఇన్వెస్ట్ చేస్తే వెంటనే 100 రూపాయలు అకౌంట్‌లో పడతాయి, రోజుకు ఎన్నిసార్లు యాడ్ చేస్తే అంతే సార్లు వంద రూపాయలు వస్తాయని నమ్మిస్తున్నారు. అంతేకాదు, ఇంకొకరిని ఈ యాప్‌లో చేర్చితే అదనపు బోనస్ ఇస్తామని చెప్పి మల్టీ లెవల్ మోసానికి పాల్పడుతున్నారు.

ప్రస్తుతం ఈ యాప్ బారిన అనంతపురం జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు లక్షల మంది నిరుద్యోగులు పడ్డారని సమాచారం.

**అసలు మోసం ఇదే!!** మీ అకౌంట్‌లోకి వచ్చే డబ్బు సైబర్ క్రైమ్ ద్వారా దొంగిలించిన డబ్బు కావడం వల్ల, ఆ మొత్తాన్ని స్వీకరించిన వ్యక్తిగా మీరు కూడా నేరానికి భాగస్వామిగా మారే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ క్రమంలో మీ బ్యాంక్ అకౌంట్ సీజ్ అయ్యే ప్రమాదం తీవ్రంగా ఉంది.మీ వద్ద నుంచి తీసుకున్న నగదును సైబర్ నేరగాళ్లు తమ జెన్యూన్ అకౌంట్లకు బదిలీ చేసుకుంటారు, తిరిగి మీ అకౌంట్‌కు మాత్రం ఇతరుల నుంచి మోసపూరితంగా దోచుకున్న డబ్బును ట్రాన్స్ఫర్ చేస్తారు. ఫలితంగా, చట్టపరంగా నేరం మీ ఖాతాకే అంటుకుంటుంది.ఇటీవల ఈ యాప్లపై అనుమానం వచ్చి కొందరు యువకులు సైబర్ అధికారులను కలిశారు. అధికారులు స్పందిస్తూ,"ఇప్పుడు చిన్న లాభంగా కనిపించినా, భవిష్యత్తులో ఈ డబ్బును పూర్తిగా తిరిగి కట్టడమే కాకుండా, జైలు శిక్షకు కూడా వెళ్లాల్సి వచ్చే ప్రమాదం ఉంది.అని స్పష్టం చేశారు

**.సైబర్ సీఐ జాకీర్ విజ్ఞప్తి!!**

తక్కువ పెట్టుబడికి అధిక లాభాలు అని చెప్పే యాప్లను నమ్మవద్దని,తెలియని లింకులు, యాప్లలో డబ్బులు పెట్టవద్దని,సందేహం వచ్చిన వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ లేదా పోలీసులను సంప్రదించాలంటూ అధికారులు నిరుద్యోగ యువతకు సూచిస్తున్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ..ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ





**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం పెరవలి గ్రామంలో మీ భూమి మీ హక్కు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంనకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెరవలి గ్రామస్థులు ఎమ్మెల్యే శ్రావణిశ్రీ కి ఘనస్వాగతం పలకడంతో పాటు బాణసంచా పేలుస్తూ,పూలవర్షం కురిపించడంతో పాటు గజమాలతో గ్రామస్థులు టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతీ నాయుడు,సర్పంచ్ ఉప్పర రాజు మరియు టిడిపి నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.అనంతరం తహశీల్దార్ శేషారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి రాగానే చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకొనివచ్చారని విమర్శించారు.ప్రచార ఆర్బాటం తప్ప వైసీపీ ప్రభుత్వంలో వైయస్ జగన్ రైతులకు చేసిందేమి లేదని మండిపడ్డారు.ప్రచార యావతో పాస్ పుస్తకాలపై, సర్వే రాళ్లపైనా జగన్ రెడ్డి తన బొమ్మను వేసుకుని రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. జగన్, వైసీపీ పార్టీ నాయకులు యథేచ్ఛగా భూ ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు. జగన్ అంటేనే కుంభకోణాలని విమర్శించారు. ఇష్టారాజ్యంగా రీ సర్వేలు చేయడం వల్ల రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు. కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ప్రజా దర్బార్ నిర్వహించిన ప్రతి చోట అనేక రెవెన్యూ సమస్యలు గురించి ప్రజలు అర్జీలు అందజేశారని అవన్నీ కేవలం జగన్ రిసర్వ్ పేరుతో చేసిన భూ కబ్జాలకు సంబంధించిన అర్జీలేనని గుర్తు చేశారు.రైతే రాజు,రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే నమ్మకంతో కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషారెడ్డి,ఎంపీడీఓ భాస్కర్,రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ నారాయణస్వామి,ఆర్ఐ భాను,మండల సర్వేయర్ స్టీఫన్ వరకుమార్ , డిప్యూటీ ఎంపీడీఓలు విజయ్ కుమార్ ,అక్బర్ ,టిడిపి మండల కన్వీనర్ మారుతీ నాయుడు,సర్పంచ్ ఉప్పర రాజు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ,రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి,సింగిల్ విండో ఛైర్మేన్ గుర్రం లక్ష్మ నారాయణ,బిజేపి మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి,గుత్తా ఆదినారాయణ,పెరవలి రాము,పట్నం నాగేష్ ,లాయర్ ఈశ్వర్ రెడ్డి,చితంబరి దొర,సీ.వెంకటేష్ ,కల్లుమడి ఓబిరెడ్డి,బండి పరుశురామ్ ,గోగుల నాగభూషణ,మాసుల చంద్ర, గాండ్ల బాలరాజు,ఐటిడిపి ముని,మొండిపోగుల ఎర్రిస్వామి,రహంతుల్లా, డీలర్లు శివ యాదవ్ ,సత్య,మసూద్ వలి మరియు వివిధశాఖల అధికారులు,కూటమి పార్టీ నాయకులు, రైతులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం బాలికా సదన్‌లో చిన్నారులకు స్వెటర్ల పంపిణీ



**హిందూపురం మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా, హిందూపురం చలికాలంలో పేద విద్యార్థులకు వెచ్చదనం అందించేందుకు పాత్రికేయుడు, 'కనువిప్పు' రచయిత శివకుమార్, సామాజిక సేవ కార్యకర్త కే. నాగజ్యోతిలు హిందూపురం పట్టణంలోని బాలసదన్‌లో 25 మంది విద్యార్థులకు స్వెటర్లు పంపిణీ చేశారు. మానవీయ సేవలకు నిదర్శనంగా నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికుల అభినందనలు అందుకుంది.చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బాలసదన్ నిర్వాహకులు శివకుమార్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. "ఇలాంటి సేవలు సమాజంలో ఐక్యత, మానవత్వాన్ని పెంపొందిస్తాయి" అని అన్నారు.కార్యక్రమంలో పలువురు స్థానికులు, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

## అయోడిన్ లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు అవగాహన



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** ఇనిస్ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో స్మార్ట్ ఆశీర్వాద్ ప్రాజెక్టులో భాగంగా ఐటీసీ వారి సహకారంతో బుద వారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నందు అయోడిన్ లోపం వలన కలిగే ఆరోగ్య సమస్యల పైన సూక్ష్మపోషకాహారం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ మాట్లాడుతూ మనం తినే రోజువారి భోజనంలో ప్రతిరోజు ఆకు కూరలు, కూరగాయలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని, అదే రకంగా పండ్లు ప్రతిరోజుమనం తినే రోజువారి భోజనంలో అదే రకంగా పండ్లు ప్రతిరోజు తినేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్ర మౌళి, మహమ్మద్ భాష, ఐజిడి సంస్థ జిల్లా కోఆర్డినేటర్ పవన్ కుమార్ సిబ్బంది రవీంద్ర, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి రైల్వే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో రైల్వే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభంకానున్న సందర్భంగా బుధవారం తొలగిస్తున్న ఎలక్ట్రికల్ స్తంభాల పనులను మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ.ఈ రమేష్ కుమార్ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు సురేంద్ర, బాలాజీ లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పరిశీలించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా నిలిచిపోయిన ఈ రైల్వే రోడ్డు నిర్మాణ పనులు రేపు ఉదయం 9:00 గంటల నుండి రైల్వే రోడ్డు నిర్మాణ పనులు మొదలవుతాయి. 70 అడుగుల రోడ్డుతో , మధ్యలో డివైడర్ మరియు సెంట్రల్ లైటింగ్స్ తో సుందరీకరణ చేసి, త్వరలోనే ఈ రోడ్డు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్ కుమార్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ బెవనహల్లి ఆనంద్, టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు శివ శంకర్, టీడీపీ నాయకులు, దుర్గా నవీన్, జిల్లా ఐటీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు రామాంజనేయులు, ఐటీడీపీ అసెంబ్లీ అధ్యక్షుడు నజీర్ మరియు మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

## బండమీద పల్లెలో అభివృద్ధి పనులకు భూమి పూజ



**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామంలో ఎంపీడీవో విజయలక్ష్మ మాజీ సర్పంచ్ దగ్గుపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో రూ. 24 లక్షలతో గ్రామంలో నిర్మించే సిసి రోడ్లకు బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలకు మహర్దశ వచ్చిందని అన్నారు సిసి రహదారులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు డిష్ వెంకటరాముడు ,ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ తదితర తెదేపా నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నివారించాలి: సిడిపిఓ ఏం భారతి



**నార్పల మేజర్ న్యూస్:** బాల్య వివాహాలు వల్ల అనేక ఇబ్బందులు సమస్యలు వస్తున్నాయని, బాల్య వివాహాలను నివారించాలని నార్పల ఐసీడీఎస్ నార్పల ప్రాజెక్ట్ సిడిపిఓ ఏం. భారతి పేర్కొన్నారు. నార్పల ప్రాజెక్టు బొందలవాడ సెక్టార్ నల్లపరెడ్డి పల్లె అంగన్వాడి కేంద్రంలో సీడీపీఓ ఏం భారతి ఆధ్వర్యంలో ప్రీస్కూల్ సంసిద్ధత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహల నివారించడానికి ఈ సందర్భంగా అంగన్వాడి లబ్ధిదారులతో ప్రతిజ్ఞ చేయించారు. బాల భవ్యశ్రీ బాల శ్రీనివాసులు జనవరి 07 2024 నుండి ప్రీస్కూల్ కి క్రమం తప్పకుండా హాజరు అవుతున్నందున బుధవారం భవ్యశ్రీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. తల్లిదండ్రులు కాన్వెంటలకి పిల్లల్ని పంపించకుండా అంగన్వాడి కేంద్రంలో చేర్పించడం వలన పిల్లలకి స్థూల సూక్ష్మ కండరాలు అభివృధి చెందుతాయని, ఆటపాటల విద్య వారి మనసులో సంతోషంగా పిల్లలు స్వేచ్ఛగా ఉంటారని సిడిపిఓ ఏం.భారతి వివరించారు. భవ్యశ్రీ తల్లిదండ్రులు రమాదేవి శ్రీనివాసులను అభినదించారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ మధుమాలిని, అంగన్వాడీ కార్యకర్త శ్రీదేవి, మహిళ పోలీస్ లక్ష్మదేవి, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## బాలసదనంలో అనాథ పిల్లల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి...సీడీపీఓ లలిత



**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని బుడ్డప్ప నగర్ లోని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదనంలో ప్రవేశం కోసం అర్హులైన అమ్మాయిల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సూపరింటెండెంట్ ఖాజీ రఫీమున్నీసా తెలియజేశారని శింగనమల సీడీపీఓ చల్లా లలిత తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ శింగనమల,గార్లదిన్నె, బుక్కరాయసముద్రం మండలాలలో తల్లి,దండ్రులు లేని, తల్లి లేక తండ్రి లేని, నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయిలకు మాత్రమే అవకాశం ఉంటుందని ఆమె వివరించారు. ఆరేళ్ల పైబడి 11 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన అమ్మాయిలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. బాలసదనంలో చేరే అమ్మాయిలకు ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఉచిత విద్యతో పాటు ట్యూషన్, లైబ్రరీ, వైద్యం, ఆహ్లాదకరం వాతావరణం, ఆటలు, మెనూ ప్రకారం మంచి భోజన, వసతి కల్పించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్: 63099 39275, 86394 68664 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## పొలం పిలుస్తోందిలో భాగంగా ఉద్యాన పంటలపై అవగాహన



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలం లోని మర్రికొమ్మదిన్నె గ్రామంలో వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యాన అధికారి ఎస్.ప్రతాప రెడ్డి మాట్లాడుతూ మామిడి తోటలు మొగ్గ, పూత దశలో ఉన్నందువలన 13-00-45 5 గ్రా/లీ, ఫార్ములా ఫోర్ 5 గ్రా /లీ, బోరాన్ 1గ్రా /లీ కలిపి పిచికారి చేసు కోవాలని, తేనె మంచు పురుగు, తెగుళ్ల నివారణకు బుప్రోఫైజెన్ 0.80 మి. లీ, కార్బెండి జిమ్ 1 గ్రా /లీ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని వ్యవసాయాధికారి సూచించారు. తర్వాత కూరగాయలు తీగజాతి పండ్లు పెంపకంలో నేల ఆరోగ్యం, ఎరువుల యాజమాన్యం పై ఆయన మాట్లాడుతూ ముందస్తుగా ఎరువుల యాజమాన్యం గురించి వివరిస్తూ 90 కేజీల పేడ ఎరువులో 1 కిలో శిలీంద్ర నాశనం ట్రైకోడెర్మా విరిడి, బెల్లం నీళ్లు కలిపి 15 రోజులు వరకు మగ్గ పెట్టి ఆ తర్వాత సూడోమోనాస్, ఫాస్ఫరస్ సొల్యూబ్ బ్యాక్టీరియా, పొటాష్ సోల్యూబ్ బ్యాక్టీరియా అన్నిటినీ కలిపి తడిగా ఉన్న భూమిలో చల్లు కోవాలని తద్వారా మనకు భూమిలో తెగుళ్లు, బ్యాక్టీరియా సంబంధించిన అవశేషాలు అరికట్టవచ్చునని వారు తెలిపారు. అదేవిధంగా ఎరువులు వాడకం లో మొదటిగా రైతులు మొదటిగా డ్రిప్ ఎరువులు వాడేటప్పుడు ఎకరానికి అరకిలో లేదా ఒక కిలో చొప్పున వదులుకుంటూ చెట్టు పెరుగుదల బట్టి ఎరువుల మోతాదును పెంచుకుంటూ వెళ్లి చివరి దశల్లో ఎకరాకు నాలుగు నుండి ఐదు కిలోల వరకు వదలవచ్చును. ఇలా చేయ డం వలన భూమి ఆరోగ్యంగా ఉంటూ రైతులకు ఖర్చులు తగ్గించుకునే మార్గం ఏర్పడుతుంది. అలాగే ఎప్పటికప్పుడు కూరగాయ పంటలు సాగు చేస్తున్న పొలాల్లో మల్చింగ్ పేపర్ ను పంట అయిన తర్వాత జాగ్రత్తగా తొలగించ వలెనని లేని ఎడల నేల ఆరోగ్యం దెబ్బతిని రోగాలు ఎక్కువగా వృద్ధి చెంది నేలలోనే పోషకాలను అందుకోలేక మొక్కలు పెరుగుదల అభివృద్ధి చెందదు.అలాగే అన్ని ఉద్యాన పంటల్లో వేస్ట్ డీకంపోజర్ వాడకంపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవ సాయ అధికారి రైతులతో మాట్లా డుతూ మండలంలో ఎక్కడ ఎరువుల కొరత లేదని, ఈ పంట నమోదు త్వరగా నమోదు చేయించుకోవాలని అలాగే నానో యూరియా నానో డిఏపి ఎలా వాడాలో అవగాహన కల్పించారు. అలాగే రైతు రిజిస్ట్రేషన్ సంఖ్య వేగవంతం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది కార్తీక్ తో పాటు సర్పంచ్ తిరుమల నాయుడు, అభ్యుదయ రైతులు కేపీ అంజనప్ప నాయుడు, చంద్రప్ప నాయుడు, రాఘవ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

### ఆ అధికారి నిర్ణయం..
# రోగులకు శాపం..





**బెడ్లు లేకఅంబులెన్స్ లోనే రోగి అవస్థలు**
**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇది పరిస్థితి**
**40 బెడ్ల విభాగాన్ని 8 బెడ్లకు పరిమితం చేసి చోద్యం చూస్తున్నారు**
**ఎంపీ ఎమ్మెల్యేలు హెచ్చరించిన పట్టించుకోని అధికార యంత్రాంగం**

**అనంతపురం, మేజర్ న్యూస్** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఏకైక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా మాత్రమే కాదు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో బెడ్లు లేక అంబులెన్స్ లోనే గంటల తరబడి రోగులు వేచి ఉండాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి జిల్లాలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొంది. ఎందుకు కారణం గత నెలల క్రితం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఓ ఉన్నతాధికారి దౌర్భాగ్యమైన నిర్ణయానికి రోగులు బెడ్లు లేక అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది.

తాడిపత్రి నియోజకవర్గం లోని యాడికి మండలం దయ్యాల మడుగు గ్రామానికి చెందిన శ్రీరాములు పత్తి పంటకు వేసే పురుగుమందును తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో అతనిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి బుధవారం మధ్యాహ్నం తరలించారు. గంటల తరబడి ఆసుపత్రిలో వేచి ఉన్న బెడ్లు లేకపోవడంతో ఇలా అంబులెన్స్ లోనే రోగిని ఉంచేశారు. ఇలాంటి ఘటనలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రతి గంటకు ఒకటి చోటు చేసుకుంటుందని తీవ్రంగా విమర్శిస్తున్నారు.

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రధాన విభాగం అత్యవసర వైద్య విభాగం. ఇందులో ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున రోగులు వస్తున్నారనే విషయాన్ని గ్రహించిన గత సుపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం ప్రత్యేకంగా 40 బెడ్లతో ప్రత్యేక విభాగాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. కానీ కొన్ని అన్నివార్య కారణాలవల్ల ఆయన పదవి నుంచి తప్పుకున్న అనంతరం బాధ్యతలు స్వీకరించిన అనస్తీసియా హెచ్ ఓ డి గ విధులు నిర్వహిస్తున్న ఆయన దానిని కేవలం ఎనిమిది బెడ్లకు కుదించారు. అందులో కనీసం బెడ్లను ఏర్పాటు చేయకుండా ప్రత్యేకంగా డ్రెస్సింగ్ చేసుకునేందుకు సేద తీరేందుకు ఆరు ప్రత్యేకమైన విలాసవంతమైన గదులను అందులో ఏర్పాటుచేసి తన స్వార్థ వ్యవహారాలతో మొత్తం భ్రష్టు పట్టించారు. ఆనాటి నుంచి నేటి వరకు కనీసం ప్రారంభం కూడా చేయలేని దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. అత్యవసర వైద్య విభాగంలో ఎంతో వసతులను అందుబాటులోకి తీసుకురావాల్సింది పోయి అందులో తమ విభాగానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేసుకొని మానసిక ఆనందాన్ని పొందుతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా ప్రాంతాలలో వ్యర్థంగా అనేక గదులు ఉన్న వాటిని వినియోగించుకోలేని దౌర్భాగ్యులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎందరో ఉన్నారు. వీరి స్వార్థం కారణంగా రోగులు రోజురోజు అనేక అవస్థలు పడుతున్న వీరు తమ సైకో ఇజంతో ఆసుపత్రిని పూర్తిగా దిగజారేలా చేస్తున్నారు.

**ప్రజా ప్రతినిధులు చెప్పిన వినని పరిస్థితి**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని దౌర్భాగ్యమైన వ్యవహారంతో మౌలిక వసతులను కల్పించడంలోనూ అధికార యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఇటీవల ఎంపీ ఎమ్మెల్యేలు ఇక్కడి అధికారులను తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. వెంటనే అత్యవసర వైద్య విభాగాన్ని ఏర్పాటు చేసి త్వరితగతిన చికిత్సలు అందించేందుకు చర్యలు చేపట్టాలని గత వారం రోజుల క్రితం వారిని హెచ్చరించిన ఇప్పటివరకు కనీసం ఆ దిశగా అడుగులు వేయడం లేదు. దీంతో వారం రోజులు అవుతున్న ఏమి పట్టించుకోకపోవడంతో రోగుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. ఇప్పటికైనా పేద రోగుల బాధలను తెలుసుకొని వాటిని త్వరితగతిన ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కృషి చేద్దాం.. ఎంపీ

**నిర్దేశిత లక్ష్యలను అధిగమించాలి..జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**




**పుట్టపర్తి. మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని హిందూపురం పార్లమెంటు సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) చైర్‌పర్సన్ పార్థసారథి పేర్కొన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో దిశా చైర్ పర్సన్ పార్థసారథి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్యే పల్లె సింధురా , డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేశులు హాజరయ్యారు. ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ గత సమావేశంలో చర్చించిన అంశాలు, సమస్యలపై తీసుకున్న నిర్ణయాలపై తప్పనిసరిగా కార్యాచరణ అమలు చేయాలన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిచేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల లబ్ధిని పూర్తిగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లాలో జాయింట్ ఎల్పీఎంల వల్ల సంక్షమ పథకాలు అందగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని వ్యక్తిగతంగా మ్యుటేషన్ చేసి రైతులకు లబ్ధి చేకూరేలా త్వరితగతిన సంబంధిత రైతుల పేర్లతో మార్పు చేసి ఇవ్వాలన్నారు.రాష్ట్ర అభివృద్ధి ఫండ్ తో కేంద్ర నిధులు మ్యాచింగ్ ద్వారా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గతంలో అనర్హులైన వారికి పెన్షన్స్ ఇచ్చారనీ దీనిపై సమగ్ర విచారణ చేసి అనర్హులైన వారిని తొలగించాలని, వారి స్థానంలో అర్హులైన వారిని గుర్తించి వారికి పెన్షన్స్ ఇవ్వాలన్నారు. వెనుకబడిన ప్రాంతం, ప్రకృతి వనరులు ఉన్న జిల్లాలో సోలార్ ను ఎక్కువగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పీఎం సూర్య ఘర్ పథకాన్ని మరింత ప్రభావంతంగా ప్రజల్లోకి తీస్కుళ్లాలన్నారు. ఇందుకు సంబంధించి గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేయాలని, ఎస్సీ ఎస్టీలకు పూర్తిగా ఉచితం అన్న విషయం తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయా అంశాలలో సభ్యులు లేవనెత్తిన అంశాలకు సంబంధించి అధికారులకు దిశా చైర్పర్సన్ పలు సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి దిశా కమిటీ సమావేశం అవుతుందన్నారు.ఈ కమిటీ ద్వారా ప్రజాప్రతినిధులు పలు సలహాలు సూచనలు తీసుకొని కేంద్ర ప్రభుత్వానికి వెల్లడించడం జరుగుతుందన్నారు.సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ అమడగూరు గ్రామం మొత్తాన్ని దత్తత తీసుకొని ప్రతి ఇంటిపై సూర్య ఘర్ సోలార్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో హైరిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్నవారికి అతి తక్కువ ధరతో లభించే టర్బిలిన్ ఇంజక్షన్‌ను తప్పనిసరిగా ఆసుపత్రులలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే 2024- 25లో పల్లె పండుగ ద్వారా మంజూరైన సీసీ రోడ్లలో ఎన్ని పూర్తి చేశారు, ఇంకా పూర్తి చేయాల్సిన వాటిపై చర్చించారు. నియోజకవర్గంలో సామాజిక మరుగుదొడ్లు 60 మంజూరు కాగా, ఇందులో 8 తప్ప మిగిలినవన్నీ గ్రౌండింగ్ చేశారని, వీటిని పూర్తి చేయడానికి చర్యలు వేగవంతం చేయాలని కోరారు.

### రీసర్వే పనులు
# వేగవంతంగా చేపట్టాలి..

**ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ..**



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ రీసర్వే పనులను వేగవంతంగా చేపట్టాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పిజిఆర్ఎస్, ఏపీ సేవా సర్వీసెస్, ఆర్ఓఆర్, నేషనల్ హైవే, వివిధ ప్రాజెక్టులకు భూ సేకరణ, భూ బదలాయింపు, రీ సర్వే, సివిల్ సప్లయిస్, తదితర అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రరీసర్వేకు సంబంధించి రెండవ దశలో డిఎల్ఆర్ (డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్)కి సంబంధించి 24 గ్రామాలకుగాను 6 గ్రామాల్లో డిఎల్ఆర్ పూర్తి కాగా, పెండింగ్ ఉన్న 18 గ్రామాలకు సంబంధించి ప్రతిరోజు ఒక గ్రామంలో డిఎల్ఆర్ లను రికార్డులతోపాటు జెసి లాగిన్ కి పంపించాలన్నారు. రీసర్వే మూడో దశకు సంబంధించి పిఓఎల్ఆర్ ( ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్) ఫార్మేట్స్ పూర్తికాగా, విలేజ్ సర్వేయర్ లాగిన్ లో డేటా ఎంట్రీ మొదలు పెట్టాలన్నారు. రీసర్వే నాలుగో దశకు సంబంధించి గ్రౌండ్ టు థింగ్ పనులు 90 గ్రామాల్లో జరుగుతుండగా, రైతులకు సమాచారం అందజేసి నోటీసులు ఇచ్చి జాగ్రత్తగా సర్వే పూర్తి చేయాలన్నారు. మీసేవ సర్వీసులు, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, తదితర రెవెన్యూ అంశాలకు సంబంధించి ప్రతిరోజు మానిటర్ చేయాలన్నారు. రెవెన్యూ క్లినిక్ లలో వచ్చిన సమస్యలను వ్యక్తిగతంగా పరిశీలన చేసి అత్యంత నాణ్యతగా పరిష్కరించేలా చూడాలన్నారు. మ్యుటేషన్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ఓఆర్ కేసుల పెండింగ్ లేకుండా చూడాలన్నారు. జిల్లాలో 1,645 ఎఫ్.పి షాప్ లు ఉండగా, ఇప్పటివరకు 1,293 షాపులలో డేటా ఎంట్రీ పూర్తి చేయడం జరిగిందని, డేటా ఎంట్రీ జరిగిన వారికి 9వ తేదీన వారి కమిషన్ పడుతుందని, మిగిలిన 352 ఎఫ్.పి షాపుల వారు బుధవారంలోగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. నేషనల్ హైవే, వివిధ ప్రాజెక్టులకు భూ సేకరణ, భూ బదలాయింపు పెండింగ్ లేకుండా వేగంగా చేపట్టాలని, ఇందులో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

# మెట్టు వెంటే ఉంటామన్న వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలు



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** తాడేపల్లిలో జగన్మోహన్ రెడ్డిని బొమ్మనహాల్ మండలం వైయస్సార్సీపీ ఎంపీటీసీలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఎంపీటీసీలు అందరిని రాష్ట్ర జాయింట్ కార్యదర్శి మెట్టు విశ్వనాథరెడ్డి అందరినీ ఒకేసారి తీసుకొని వెళ్లి ఎంపీటీసీలు అందరిని జగనన్నకి పరిచయం చేయించారు. దాదాపు పది నిమిషాల సేపు జగన్ మోహన్ రెడ్డి ఎంపీటీసీలతో మాట్లాడారు. మేమంతా కూడా మీ వెంటే ఉంటామని జగన్ సమక్షంలో తెలియజేశారు. ఆయన మీరందరినీ కూడా నా గుండెల్లో పెట్టుకుంటా అని తెలియజేశారు. ఇటువంటి అవకాశం కల్పించినటువంటి రాష్ట్ర జాయింట్ సైక్రటరీ, మెట్టు విశ్వనాథరెడ్డి, రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డికి ఎంపీటీసీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మేమంతా కూడా ఎప్పటికీ మెట్టు కుటుంబం వెంటే ఉంటామని తెలిపారు. జగన్ ను కలిసిన వారిలో వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలు కొనకొండ్ల రామకృష్ణ, కందేపల్లి రమేష్, కరూర్ కల్పన, దేవగిరి అనిమేష్, గీత, వనజాక్ష, శ్రీదేవి, బసవరాజు, తదితరులు కలిశారు.

# మానవ తప్పిదాల వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి

**- రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నరసింహులు**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వలన జరుగుతున్నాయని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు తమ క్లినిక్ లో జాతీయ రహదారి (ప్రయాణ) భద్రతా మాసోత్సవాల సందర్భంగా పలు విషయాలను వారు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రమాదాలకు ముఖ్య కారణం రహదారి నియమ నిబంధనలు (రోడ్డు సేఫ్టీ) పాటించకపోవడమే ప్రమాదాలకు హేతువు అవుతుందని తెలిపారు. అంతేకాకుండా ఓవర్టేక్ చేయడం, సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ లేకుండా, సీటు బెల్టు లేకుండా ప్రయాణం చేయడం, మద్యం సేవించి వాహనాన్ని నడపడం, నిద్రమత్తులో వాహనం నడపడం లాంటివి ప్రమాదాలకు ముఖ్య కారణమని తెలిపారు. దీంతోపాటు డ్రైవర్లకు దృష్టిలోపం ఉండుట, దూర దృష్టి, కంటిలో శుక్లము-బట్టకు తెర కట్టినట్లు అగుపించుట, ఎల్ఈడి లైట్లు తో తీవ్రమైన వెలుగు రావుట కూడా ప్రమాదాలకు హేతువు అవుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు వాహనం రాత్రిపూట నడిపేటప్పుడు డిమ్ అండ్ డిప్ తో ఇతర వాహనాలకు సూచించే విధంగా డ్రైవింగ్ చేయాలని తెలిపారు. వాహన చోదకులు విధిగా కంటి పరీక్షలతో కూడిన వైద్య పరీక్షలు చేయించు కోవాలన్నారు. డ్రైవర్లు కంటి పట్ల నిర్లక్ష్యం చేస్తే జీవితం సుఖమయం ఉండదని తెలిపారు.

కావున డ్రైవర్లకు అందరికీ జనవరి ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఎస్బిఐ కాలనీలో కల మధు కంటి వైద్యశాల లో ఉచితంగా వైద్య చికిత్సలు అందిస్తామని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ప్రమాదం జరిగిన గంటలోపు చికిత్స సౌకర్యం కలిగిస్తే చాలావరకు మరణాలను నివారించే అవకాశం ఉంది అని తెలిపారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారుల వెంట అనుగుణంగా 50కిలోమీటర్లకు ఒక చోట ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. దీనివల్ల వెనువెంటనే చికిత్స పొందే అవకాశం కూడా కలదని వారు తెలిపారు. ప్రమాదంలో ఉన్నవారికి సహాయ వ్యక్తికి ఐదువేల రూపాయలు గుడ్ సమ రిటర్న్ పథకం కింద వర్తిస్తుందని తెలిపారు.

## తాడిమర్రిలో వీధి కుక్కల బెడద

**రాత్రి వేళల్లో బయటకు రావాలంటే ప్రజలు భయాందోళన**

**చిన్నారులు, వృద్ధులకు పెరుగుతున్న ఇబ్బందులు**

తాడిమర్రి మేజర్ న్యూస్ :- మండల కేంద్రంలో వీధి కుక్కల బెడద రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతోంది. గ్రామంలోని ప్రధాన వీధులతో పాటు కాలనీల్లో పెద్ద సంఖ్యలో వీధి కుక్కలు తిరుగుతూ ప్రజలను భయపెడుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో రోడ్లపైకి రావాలంటేనే స్థానికులు భయపడే పరిస్థితి నెలకొంది.వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ వాహనదారులపై, నడిచే ప్రజలపై అకస్మాత్తుగా దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ క్రమంలో చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటే భయంతో వెనకడుగు వేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను పాఠశాలలకు పంపించాలన్నా, సాయంత్రం వేళల్లో బయట ఆడుకునేందుకు అనుమతించాలన్నా తల్లిదండ్రులు భయపడుతున్నారు.కొన్ని సందర్భాల్లో వీధి కుక్కలు పిల్లలపై అరుస్తూ వెంటపడటంతో వారు తీవ్రంగా భయాందోళనకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. వృద్ధులు అత్యవసర అవసరాల కోసం బయటకు రావాలన్నా, ఆసుపత్రులకు వెళ్లాలన్నా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాత్రి వేళల్లో వీధులన్నీ కుక్కల ఆధీనంలోకి వెళ్లినట్టుగా మారాయని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. కుక్కలను పట్టుకుని ఇతర ప్రాంతాలకు తరలించడం, కుటుంబ నియంత్రణ చర్యలు చేపట్టడం ద్వారా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.వీధి కుక్కల బెడద వల్ల ప్రజల నిత్యజీవితానికి తీవ్ర అంతరాయం కలుగుతుండటంతో, అధికారులు ఎప్పుడు స్పందిస్తారోనని తాడిమర్రి మండల కేంద్ర ప్రజలు ఎదురు చూస్తున్నారు.

## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన టీడీపి యువ నాయకుడు శ్రీధర్ నాయుడు..



రామగిరి మేజర్ న్యూస్: ప్రజలకు చేరువుగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సూర్య దినపత్రిక క్యాలెండర్ ను టీడీపి యువ నాయకుడు శ్రీధర్ నాయుడు మండల టిడిపి నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేయడంలో సూర్య దినపత్రిక అద్భుతంగా పనిచేస్తుంది అని శ్రీధర్ నాయుడు పేర్కొన్నారు.ఇలాంటి మరెన్నో సూర్య దినపత్రికలో రావాలని కోరుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి యువ నాయకులు శ్రీధర్ నాయుడు, నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు,రామగిరి మండలం రిపోర్టర్ మధుసూదన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిమర్రిలో శ్రీ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



తాడిమర్రి , మేజర్ న్యూస్ : - మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ అయ్యప్ప స్వామికి బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక మాస వేళ అయ్యప్ప మాలధారుల సమక్షంలో ఆలయ ప్రాంగణం శరణుఘోషతో మారుమోగింది. ఈ పూజా కార్యక్రమాలు గురుస్వామి తబ్జుల్ సత్యనారాయణ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం, వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. ముఖ్యంగా: బంతి, చామంతి వంటి పలు రకాల సుగంధ పుష్పాలతో స్వామివారిని శోభాయమానంగా అలంకరించారు. భక్తులు స్వామి వారి నామస్మరణ చేస్తూ భజనలు నిర్వహించారు. పైడితల్లి తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మికతతో నిండిపోయాయి. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు చంద్రనాథ్, సూర్యనారాయణ మరియు ఇతర భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని పలువురు భక్తులు ఈ పూజా కార్యక్రమాలను వీక్షంచి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## గుంటూరు రామాంజనేయులు వైకుంఠ సమారాధనలో పరిటాల సునీత, శ్రీరామ్

**గత నెల 24న అమెరికాలో మరణించిన రామాంజనేయులు**

**బెంగలూరులో జరిగిన వైకుంఠ సమారాధన కార్యక్రమం**



రామగిరి మేజర్ న్యూస్రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మరిది (చెల్లెలు భర్త) గుంటూరు రామా ంజనేయులు వైకుంఠ సమారాధన కార్యక్రమం బెంగళూ రులో నిర్వహించారు. ఆత్మకూరు మండలం పి.సిద్ధ రాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు గత నెల 24వ తేదిన అమెరికాలో గుండెపోటుతో మరణించారు. పరిటాల సునీత చెల్లెలు లక్ష్మ భర్త అయిన రామాంజనేయులు దంపతులు బెంగళూరులో స్థిరపడ్డారు. వారి పెద్ద కుమారుడు మంజునాథ్ కు ఇటీవల కుమారుడు జన్మించగా గత నెల 13వ తేదీన రామాంజనేయులు దంపతులు అమెరికా వెళ్లారు. కుటుంబ సభ్యులంతా సంతోషంగా గడుపుతున్న సమయంలో.. రామాంజనేయులు తెల్లవారుజామున హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. గత బుధవారం రోజు అమెరికా నుంచి రామాంజినేయులు పార్థివదేహం బెంగళూరుకు తీసుకొచ్చి అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఈ బుధవారం బెంగళూరులో రామాంజినేయులు వైకుంఠ సమారాధన కార్యక్రమం నిర్వహించగా.. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. రామాంజినేయులు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షంచారు. రామాంజినేయులు మృతి నుంచి భార్య, పిల్లలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షంచారు.

## బెస్త సంక్షమ అభివృద్ధికికృషి చేస్తాను

**- రాష్ట్ర బెస్త సంక్షమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బెస్ట్ శ్రీనివాసులు**




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : బెస్త సంక్షమ అభివృద్ధికి తాను అహర్నిశలు కృషి చేస్తానని ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర బెస్త అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బెస్త శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు జనసేన పార్టీ కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ తాను ఇటీవలే విజయవాడలో బీసీ భవన్ నందు రాష్ట్ర బీసీ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ పదవి తనుకు రావడానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డికి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వారు ఆదేశాలను అనుసరిస్తూ పార్టీ సూచనలను పాటిస్తానని తెలిపారు. అదేవిధంగా మత్స్యకారులకు ఇంతకుముందు ప్రభుత్వములో ప్రమాదవశాత్తు చనిపోతే అప్పుడు ఐదు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఉండేదని, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక 10లక్షలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని వారు తెలిపారు. అదేవిధంగా మత్స్యకారులకు చాపలు చెడిపోకుండా ఉండడం కోసం ఐస్ బాక్సులు, బోట్లు, సొసైటీలు, వలలు, కూటమి ప్రభుత్వములో తప్పకుండా లభిస్తాయని వారు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వల్ల మత్స్యకారులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 12న రక్తదాన శిబిరం

**- ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ తిపేంద్ర నాయక్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 12న రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ తిపేంద్ర నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం, అదేవిధంగా స్వామి వివేకానంద 164వ జయంతి సందర్భంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రక్తదానం ఇరువురికి ప్రాణదానమవుతుందని తెలిపారు. సాటి మనిషి హృదయంలో సంతోషాన్ని ఆనందాన్ని నింపగలిగిన మానవుని జన్మ ధన్యమవుతుందని తెలిపారు. ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. కావున పట్టణంలోని వివిధ ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, రాజకీయ నాయకులు, యువతి, యువకులు మీడియా ప్రతినిధులు పాల్గొని తమవంతుగా రక్తదానాన్ని ఇచ్చి విజయవంతం చేయాలని వారు తెలిపారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వారు తెలిపారు.

# కూటమి పాలనలో నగరంలో కరువైన ప్రశాంతత

**అసత్యాలతోనే కాలం గడుపుతున్న ఎమ్మెల్యే**

**18 నెలలలో మైనార్టీ లకు చేసిందేమో చెప్పగలరా**

**ఫ్రెండ్లీ పోలీస్ అంటే దౌర్జన్యాలు,కబ్జాలను ప్రోత్సహించడమేనా**

## నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం, మేజర్ న్యూస్ :కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నగరంలో ప్రశాంతత కరువైందని రోజు రోజుకు కబ్జాలు,దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.జిల్లా వైసీపీ కార్యాలయంలో బుధవారం మేయర్ మహమ్మద్ వసీం,వైసీపీ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు,మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ ,కార్పొరేటర్లు, నాయకులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ నగరంలో 18 నెలల కూటమి పాలనలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. ఎవరు తమ ఆస్తులు కబ్జా చేస్తారో, ఎవరు ఆస్తులను వారి పేరిట బదలాయించుకుంటారో అన్న భయంతో ఆర్థిక భారమైనా తమ స్థలాలకు ఫ్రీకాస్ట్ కాంపౌండ్ వాల్ లను ప్రజలు ఏర్పాటు చేసుకుంటున్నారు అంటే ఏ స్థాయిలో కబ్జాలు పెరిగిపోయాయో దీనికి కారణం ఎవరో, వీటి వెనుక ఎవరు ఉన్నారో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.నగరంలో ఎవరు బిల్డింగ్ నిర్మించాలన్నా అధికార పార్టీ ప్రజాప్రతినిది కార్యాలయంలో కలవాలని వారి అనుమతి తర్వాతనే పనులు చేపట్టాలని అధికారులే చెపుతుండటం దురదృష్టకరమన్నారు.అధికారం శాశ్వతం కాదని,అధికారులు శాశ్వతం అని గుర్తించుకోవలన్నారు.ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగరంలో అభిరుద్ధిని మరచి అసత్యాలతోనే కాలం గడుపుతున్నారని మండిపడ్డారు.ఎమ్మెల్యే ఎక్కడికి వెళ్లినావైసీపీ నేతలపైనా, కార్పొరేటర్లు పైనా బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు.మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి 40 ఏళ్ల రాజకీయ జీవితంలో కబ్జాలు, దౌర్జన్యాలు, ఫ్యాక్షన్, రౌడీయిజం ప్రోత్సహించలేదన్నారు. నేడు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చుట్టూ ఎలాంటి వారు ఉన్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు.అదే విధంగా ఎమ్మెల్యే స్థాయిలో ఉండి రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తుండటం కూడా సమంజసం కాదని గుర్తించుకోవలన్నారు. మీ బెదిరింపులకు ఎవరూ బయపడరని, గతంలో ఇలాంటి బెదిరింపులు చేసిన వారు ప్రజా జీవితంలో ఏమైయారో గుర్తించుకోవాలని ఆయన సూచించారు.అదే విధంగా ఒకవైపు ఫ్రెండ్లీ పోలీస్ అని ఉన్నతాధికారులు చెపుతున్నారని అందుకు భిన్నంగా నగరంలో పోలీసు యంత్రాంగం మాత్రం అధికార పార్టీ చెప్పిందే వేదంగా పాటిస్తున్నారని ఆయన విమర్శించారు. నగరంలోని గుల్జార్ పేట లో మురుగు కాలవ నిర్మాణము పనులు చేస్తూ అడ్డం ఉందనే ఉద్దేశంతో టీడీపీ జెండా కట్టను నేతలు, అధికారులు కాంట్రాక్టర్ సమక్షంలో తొలగించి తిరిగి అదే ప్రదేశంలో ఏర్పాటు చేయాలని పనులు చేశారు. అక్కడ ఉన్నారన్న నెపంతో స్థానిక కార్పొరేటర్ కుమారుడిపై అక్రమ కేసు నమోదు చేశారని ఇదేమని ప్రశ్నించేందుకు వెళ్లిన తనతోపాటు మా పార్టీ నేతలపై సీఐ దురుసుగా వ్యవహరించి తిరిగి తమపైనే అక్రమంగా కేసు పెట్టారని విమర్శించారు. అయితే టీడీపీ నేతలు ఎన్ని దౌర్జన్యాలు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని,ఫ్రెండ్లీ పోలీస్ అంటే దౌర్జన్యాలు,కబ్జాలను ప్రోష్టహించడమేనా అధికార పార్టీకి మాత్రమే ఫ్రెండ్లీ పొలిసింగా అని ఆయన ప్రశ్నించారు.నగరంలో తమ పాలకవర్గం ఆమోదించిన పనులకు,నగర పాలక సంస్థ నిధులతో చేపడుతున్న అభిరుద్ధి పనులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భూమిపూజ చేస్తూ తన ఫోటోలు వేసుకుంటూ మరోవైపు వైసీపీ హయాంలో ఏమి జరగలేదని చెపుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎవరి హయాంలో అభిరుద్ధి జరిగిందో నగర ప్రజలు అందరికీ తెలుసునని ఎమ్మెల్యే చెప్పే మభ్యపెట్టే మాటలు ప్రజలు నమ్మరని ఆయన తెలిపారు. గత సంవత్సరం అక్టోబర్ 2 గాంధీ జయంతి లోపు డంప్ యార్డ్ బయో మైనింగ్ పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే చెప్పారని జనవరిలో సంక్రాంతి వస్తున్నా ఇంకా ఎందుకు పూర్తి కాలేదో,ఇదే సంస్థ ఇతర ప్రాంతాల్లో వేగవంతంగా పనులు చేస్తున్నా ఇక్కడ ఎందుకు ఆలస్యం అవుతుందో త్వరలోనే ఆధారాలతో సహా బయట పెడతామని ఆయన స్పష్టం చేశారు.నగరంలో బళ్లారి బైపాస్ నుండి పంగల్ రోడ్ వరకు నిర్మించిన రోడ్ కొందరికి అనుకూలంగా వంకర టింకరగా నిర్మించారని ఎమ్మెల్యే అసత్యపు ఆరోపణలు పదేపదే చేస్తున్నారని అధికారం ఉంది కదా అక్కడ నిజంగా వంకర టింకరలు ఉండి ఉంటే సరి చేస్తే ఎవరు వద్దన్నారని ప్రశ్నించారు.అదే విదంగా టీడీపీ 18 నెలల కాలంలోముస్లింలకు చేసింది ఏమి లేదని,స్మశానవాటికలో కాంపౌండ్ వాల్ కూడా మున్సిపల్ నిధులతో నిర్మించామన్నారు.2 రోజుల క్రితం ముగ్గురికి కండువాలు కప్పి 5 వేల మంది తమ పార్టీలో చేరారని, ముస్లింలకు ఎంతో చేశామని పవిత్రమైన టోపి పెట్టుకుని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అపద్దాలుచెప్పడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా అసత్యాలు మానుకుని నగర అభిరుద్ధి పై దృష్టి సారించాలని ఆయన సూచించారు.

ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ కూటమి పాలనలో దళితులకు రక్షణ కరువైందని దళిత హోంమంత్రి ఉన్నా ఉపయోగం లేకుండా పోయిందని విమర్శించారు.నగరంలో 18 నెలల కాలంలో చేసింది ఏమిటో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చెప్పాలని,సీఎం తో నిధులు తెచ్చి ఒక్క రోడ్అయినా ,ఒక డ్రైనేజీ అయినా చేపట్టారా అని ప్రశ్నించారు .వైసీపీ హయాంలో జరిగిన అభిరుద్ధి పై నాడు నేడు పనులు అంటూ మున్సిపల్ కార్యాలయంలో ఎక్జిబిషన్ పెట్టామని,నేడు శిలాఫలకాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ మాట్లాడుతూ వైసీపీ హయాంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చెల్లిందని,నేడు సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. వైసీపీ హయాంలో అనంత వెంకటరామిరెడ్డి సారథ్యంలో నగరంలో అభిరుద్ధికి ఎంత ఖర్చు చేశామో నివేదికలు చూడండని ఎమ్మెల్యే దగ్గుపాటి కి సూచించారు.నగరంలో ఇప్పుడు జరుగుతున్న అభిరుద్ధి అంతా మాపాలక వర్గం పాలనకే చెల్లుతుందని మా అభిరుద్దే మమ్మల్నిరానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇషాక్,శ్రీనివాసులు, రహంతుల్లా, కమల్ భూషణ్,కో అప్షన్ సభ్యులు శంషుద్దీన్, నాయకులు దాదు, రామచంద్ర, దాదా ఖలందర్, రియాజ్ , మాబ్బాషా, ముక్తియర్ , కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

## కళకళలాడుతున్న పొద్దు తిరుగుడు పంట



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలంలో రైతులు సాగుచేసిన పొద్దు తిరుగుడు పంట పొలాల్లో కళకళలాడుతున్నాయి. వేరుచెనకాయి తొలగించిన తర్వాత రెండో పంట కింద రైతన్నలు ఎక్కువ శాతం సాగు చేశారు. ఇసుక భూమిలో పంట ఆశాజనకంగా ఉండడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని దర్గా హొన్నూర్, గోవిందవాడ, బల్లన్న గుడ్డం, గరుడ చెడు, మీనా హళ్లి, బిదిర కొంత, నాగేపల్లి తదితర గ్రామాలలో ఎక్కువ శాతం రైతన్నలు పొద్దు తిరుగుడు పంట వైపు మొగ్గు చూపారు. ఎకరానికి ఐదు బస్తాల నుంచి ఏడు బస్తాలు పంట దిగుబడే వచ్చే అవకాశం ఉందని రైతులు తెలిపారు.

## ఉనికిని కాపాడుకోవడానికి విమర్శలు

### జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి అంజిబాబు



కనేకల్, మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గంలో మునుపెన్నడు లేని విధంగా వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి కొత్త సంస్కృతిని తెర లేపారు. నియోజకవర్గంలో కులాలు, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. నియోజకవర్గంలో ఏదో జరిగిపోతుందని కల్లిబొల్లి మాటలు చెప్పి కాలం వెళ్లదీస్తున్నారు. కేవలం ద్వితీయశ్రేణి నాయకత్వం ఇస్తున్నటువంటి సమాచారంతో ఆయన మాట్లాడుతున్న మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయి. నియోజకవర్గంలో ఎప్పుడూ లేనివిధంగా కాలవ శ్రీనివాసులు అభివృద్ధి వైపు మాత్రమే అడుగులు వేస్తున్నారు. ఎంతమంది ఎన్ని అబాండాలు, నిందలు వేసినా ప్రజల అన్ని గమనిస్తున్నారు. గత వైసీపీ పాలకులు చేయనటువంటి అభివృద్ధిని కళ్లకు కట్టినట్లు చేసి చూపిస్తున్నారు. కానీ వైసీపీ సమన్వయకర్త నాయకులు కళ్ళుండి చూడలేని కబోదులుగా వ్యవహరిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కేవలం అభివృద్ధి మంత్రం జపిస్తున్నామే తప్ప మీలాగా నీచ, నికృష్టపు పనులు చేయడం లేదు. వైసిపి మనుగడ కరువవుతున్న తరుణంలో ఆయన నోటికొచ్చినట్టు మాట్లాడటం ఆయన మనుగడను, ఉనికిని కాపాడుకున్నట్లు అవుతుంది తప్ప ఇంకొకటి కాదు. గత వైసీపీ ప్రభుత్వంలో మీరు చేసిన అరాచకాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, మట్టి, మద్యం, ఇసుక, మైనింగ్, బెట్టింగ్, దళితుల మీద దాడులు, బీసీల అణిచివేత ఇవన్నీ కూడా ప్రజలు అప్పుడే మరిచిపోయారనుకుంటే ఎట్లా మెట్టు గోవిందరెడ్డి, మీరు గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న వ్యక్తి కాబట్టి మేము కాస్తో కూస్తో గౌరవంగా బదిలిస్తున్నాం అలా కాకుండా ముందు ముందు ఇదే పంథ కొనసాగిస్తా అంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తీవ్రంగా కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందన్నారు.

## 11న వడ్డే ఓబన్న రాష్ట్రస్థాయి జయంతిని విజయవంతంగా నిర్వహించాలి

– జిల్లా బీసీ సంక్షమ శాఖ డిడి కుష్బూ కొఠారికి వడ్డెర సంఘం నాయకులు విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : తొలి తరం స్వాతంత్ర సమరయోధుడు, రేనాటి యోధుడు వడ్డే ఓబన్న రాష్ట్రస్థాయి జయంతిని ఈనెల 11న అనంతపురం జిల్లా కేంద్రంలో అధికారికంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని, గుర్తుండి పోయేలా నిర్వహించాలని జిల్లా బీసీ సంక్షమ శాఖ డిడి కుష్బూ కొఠారిని జిల్లా వడ్డెర సంఘం నాయకులు కోరారు. బుధవారం వారు డిడి తో.. వడ్డే ఓబన్న జయంతి ఏర్పాట్లపై చర్చించారు. పలు సలహాలు సూచనలు ఇచ్చారు. వడ్డెర జాతి ఆణిముత్యం అయిన వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమానికి పెద్ద ఎత్తున వడ్డెర కులస్తులు హాజరవుతారని, ఈ కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డే ఓబన్న జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మల్లెల జయరాం, కో కన్వీనర్ దేవల్ల మురళి, గోగుల రామకృష్ణ, వడ్డే గోపాలకృష్ణ ,దలవాయి వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంయుప ఆధ్వర్యంలో రెండో రోజు ధర్నా

### ఉరవకొండ డిపో కార్యదర్శి ఎం నారాయణస్వామి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రజా రవాణా సంస్థ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని విడనాడి ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉరవకొండ డిపో కార్యదర్శి ఎం నారాయణస్వామి డిమాండ్ చేశారు. బుధవారం జోనల్ కమిటీ పిలుపు మేరకు ఏపీ పి టి డి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రెండో రోజు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎంయుప ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ లో భాగంగా ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. తక్షణమే ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని నినదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏ చలపతి, వి వీరేష్ గౌడ్, సి శ్రీరాములు సాంబశివ, ఎన్ తిరుపాలమ్మ, రామకృష్ణ, గ్యారేజ్ ఉద్యోగులు సురేష్ కుమార్, భాష తదితరులు పాల్గొన్నారు.



## విషద్రావం తాగి 11 గొర్రెలు మృతి

**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాళ్ల అనంతపురం గ్రామంలో రైతు బోయ పెద్దన్న గారి రామాంజి కి చెందిన 9గొర్రెలు, బోయ తిప్పన్న కి చెందిన 2గొర్రెలు మృత్యువు వాత పడ్డాయి. ఆ రైతులు ఇద్దరికీ కలిపి 11 గొర్రె పిల్లలకు సుమారు లక్ష పదివేల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి వారికి నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పంటలు సరిగా రాక ఇబ్బందులలో ఉండి, అప్పు చేసుకొని గొర్రెలు కొని వాటిని పెంచుతున్న రైతుకి ఈ రోజు ఈ విషాద సంఘటన చాల తీవ్రంగా నష్టం కలిగించిందని, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు రైతులను ఆదుకోవాలని ఈ కష్టాల్లో వారికి అండగా ఉండాలని కోరుకుంటున్నారు.



## మాజీ సీఎంను కలిసిన దర్గా హొన్నూర్ ఎంపీటీసీ రామకృష్ణ

**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం దర్గా హొన్నూర్ గ్రామ పంచాయితీ ఎంపీటీసీ కొనకొండ్ల రామకృష్ణ, బుధవారం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 5వ తేదీన బొమ్మనహాల్ మండల ప్రజా పరిషత్ అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికలు దౌర్జన్యాలపై మాజీ సీఎంకు వివరించినట్లు తెలిసింది.



## తోపుడు బండి వ్యాపారస్తులకు స్థలం కేటాయించండి

### సిపిఐ నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు

అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్: అనంతపురం నగరంలోని పాతూరు జూనియర్ కళాశాల ప్రక్కన స్వచ్ఛభారత్ పథకం కింద మహిళల మరుగుదొడ్లు, బాలింతలు పిల్లలకి పాలు ఇవ్వడానికి ఓ గది నిర్మించడానికి అక్కడ ఉన్న తోపుడు బండ్లు పూల వ్యాపారస్తులకు ఖాళీ చేయాలని నగరపాలక సంస్థ అధికారులు తెలియజేశారు. ఈ విషయంపై సిపిఐ నాయకులు చిన్న వ్యాపారస్తులకు మరొకచోట స్థలం కేటాయించి సహకరించాలని డిప్యూటీ కమిషనర్ ఎం అంజయ్యకు వినతిపత్రం అందజేశారు. ఉప కమిషనర్ ఎం అంజయ్య సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కార్యక్రమంలో రమణయ్య సహాయక కార్యదర్శి కృష్ణుడు సహాయ కార్యదర్శి తోపుడు వ్యాపారస్తులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

### జనంతో కిక్కిరిసిన

# బెస్తరపల్లి

**జీకే ఆధ్వర్యంలో హైటెక్ తరహా భోజనం ఏర్పాట్లు .**

**అనేకమంది రాజకీయ పారిశ్రామికవేత్తల రాక.**



**కుందుర్పి(మేజర్ న్యూస్)** మండల పరిధిలోని బెస్తరపల్లి లో గత రెండురోజులుగా సవరమ్మ జాతరజరుగుతున్న విషయం తెలిసిందే.నియోజక వర్గ వ్యాప్తంగా ఎక్కడ చూసినా అమ్మో బెస్తరపల్లిలో భలే జాతరంట చూసొద్దాము అంటూ ప్రజలు చర్చించు కుంటున్నారు.103 సంవత్సరాల తర్వాత అంగరంగ వైభవంగా, భక్తిశ్రద్ధలతో మంగళ, బుధవారంలో జరిగిన గ్రామ దేవత సవరమ్మ జాతరలో రెండవరోజు అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మనారాయణ మాజీ పార్లమెంట్ సభ్యులు కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య అనేకమంది ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు,పలువురు పారిశ్రామికవేత్తలు,మేధావులు



పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. బేస్తరపల్లి నివాసి పారిశ్రామికవేత్త జీకే కృష్ణమూర్తి గ్రామ శివారులో హైటెక్ తరహాలో భోజన ఏర్పాట్లు చేయడం. జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బడుగు,బలహీన వర్గాల వ్యక్తిగా పేరున కృష్ణమూర్తి భోజనఏర్పాట్లు కర్ణాటక వారిచే వంటలు వండించడం ప్రత్యేకత సంతరించుకుంది. జీకే కృష్ణమూర్తి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పలు హెూమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆకాశం చిల్లు పడిందా! లేదా భూమి బద్దలైందా!! బెస్తరపల్లిలో ఇంతజనం చేరారేంటి అంటూ నియోజకవర్గ ప్రజలు చర్చించుకునేలా భక్తులు పాల్గొని గ్రామదేవత ఆశీస్సులు పొందారు.ఒకపక్క వీఐపీలు,మరొకపక్క భక్తులు మండలం నుండే కాకుండా నియోజకవర్గం,ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు రావడంతో ట్రాఫిక్ తీవ్ర సమస్య ఏర్పడింది. అయినప్పటికీ కళ్యాణదుర్గం రూరల్ సీఐ గణేష్ పర్యవేక్షణలో స్థానిక ఎస్సై మహేష్ ,కళ్యాణదుర్గం సెట్టూరు,కంబదూర్ ఎస్సైలు నగేష్ సుమన్ లోకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బందోబస్తు ప్రజలకు ఇబ్బంది కలుగకుండా. ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకున్నారు.

### సఖి సురక్షను మహిళలు

# సద్వినియోగం చేసుకోవాలి

**- మండల నాయకుల పిలుపు**

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** మహిళల ఆరోగ్య సంరక్షణ, పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న 'సఖి సురక్ష' కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కణేకల్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలుగుదేశం సీనియర్ నాయకులు లాలెప్ప, రైస్ మిల్ చంద్ర, చాంద్ బాషా, కవిటి మాబు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి మహిళకు 5లక్షల వరకు ఉచిత ఆరోగ్య సేవలు ఈ పథకం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్న నేపథ్యంలో, ముందుగానే పరీక్షలు చేయించుకుని నిపుణుల సలహాతో చికిత్స తీసుకుంటే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు సత్యకుమార్, నారాయణ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది మహిళలకు, రాయదుర్గం నియోజకవర్గంలో వెయ్యి మంది మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. వైద్య పరీక్షలకు హాజరయ్యే మహిళలు తమ ఆరోగ్య సమస్యలు, రోగ లక్షణాలను



దాపరికం లేకుండా నిపుణ వైద్యులకు తెలియజేయాలని నాయకులు సూచించారు. స్థానికంగా నిర్వహించే పరీక్షల్లో ప్రాథమిక లక్షణాలు గుర్తిస్తే, అనంతపురంలో తదుపరి పరీక్షలకు సిఫారసు చేసి, అవసరమైన వారికి మెరుగైన ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందిస్తామని భరోసా ఇచ్చారు. పేదరికంతో ఇబ్బంది పడుతున్న మహిళలు ఈ సదవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని కనేకల్ తెలుగుదేశం నాయకులైన అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు లాలెప్ప, సొసైటీ ఆదర్శ బ్యాంక్ అధ్యక్షుడు రైస్‌మిల్ చంద్ర, మార్కెట్ యార్డ్ ఉపాధ్యాయుడు చాంద్ భాషా, తెలుగుదేశం సీనియర్ నాయకులు కవిట్ మాబు సాబ్ తెలిపారు.

## సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆశ్రమంలో అన్నదానం

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పట్టణంలోని సౌభాగ్య సింధు బాల కళ్యాణ్ ఆశ్రమంలోని అనాథ విద్యార్థులకు బుధవారం మూడు పూటలా భోజన సౌకర్యం కల్పించినట్లు సేవా సంస్థ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సేవా సంస్థ అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ ఈ విధంగా పేద పిల్లలకు భోజన సౌకర్యం ఏర్పాటు చేసే భాగ్యం మాకు లభించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేశారు. ఈ పిల్లల కోసం రాబోవు కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షులు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి రామేశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నారబోయిన శంకర్, ఉపాధ్యక్షులు కరుణాకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాల దగ్ధం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పంతుల చెరువు పంచాయతీ తెల్లగుట్టపల్లికి చెందిన ఓనం. హనుమంతు రెడ్డి ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో బుధవారంసంభవించింది. అగ్ని ప్రమాదంలో మూడు లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితుడు హనుమంతు రెడ్డి కన్నీటి పర్యంతమయ్యారు. మధ్యాహ్నం బోరు వద్దకు వెళ్లిన సమయంలో దీర్ఘకాలిక రోగులు ఉన్న భార్య మంచం మీద పడుకుని ఉన్న సమయంలో ఇల్లంతా దట్టమైన పొగ అవరించడంతో భార్య వీధిలోకి వచ్చి అరుపులు కేకలు వేయడంతో ఇరుగుపొరుగువారు వచ్చి గమనించి విద్యుత్తును నిలిపివేసినట్లు పేర్కొంటున్నాడు. తనకు ఈ విషయం గ్రామస్తులు ఫోన్ ద్వారా తెలియడంతో సమీపంలోని బోరు వద్ద నుంచి హుటాహుటిన ఇంటికి చేరుకున్నట్లు తెలిపాడు. అప్పటికే ఇంటి లోని సోఫాలు టీవీ మొత్తం సామాగ్రి కాలిపోగా సుమారు లక్షకు పైగా ఆస్తి నష్టం సంభవించిన సంభవించడంతో తాను కట్టు బట్టలతో మిగిలినట్లు వాపోయాడు. ఇప్పటికే తన భార్య దీర్ఘకాలిక రోగంతో బాధపడుతుండగా అప్పుసప్పులు చేసి వైద్యులను సంప్రదించడానికి తాను పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు వాపోతున్నాడు. ప్రభుత్వం తమ అధికారులు స్పందించి తనను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు. ఈ విషయమై గ్రామస్తులు మాట్లాడుతూ బాధితునికి ఇది రోకటి పోటుగా మారినట్లు పేర్కొంటూ ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

## మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన రాష్ట్ర సగర ఉప్పర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : సోమందేపల్లి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నందు బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మండల సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకట రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సగర కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ"రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి జరుగుతుంది, రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, బిటి రోడ్లు, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు,గోకులం షెడ్లు, సంక్షేమ పథకాలతో అభివృధి జరుగుతుందన్నారు. గత 5 సం లలో అభివృద్ధి లో శూన్యం అయినందున, ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధియే ధ్యేయంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటలక్ష్మమ్మ,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డి.వి.ఆంజనేయులు , ఎంపీపీ ఎంపిటిసి లు, సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారుల సమస్యలను పరిష్కరించండి

కొత్తచెరువు మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండల కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జనవరి 19వ తేదీ శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం ముందు డప్పు కళాకారుల సంఘం వివిఎస్ అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు కొత్త పెన్షన్ ఆన్లైన్ విడుదల చేయాలని డప్పు కొట్టే ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలని 4000 రూపాయలు ఇస్తున్న పెన్షన్ 7000 రూపాయలకు పెంచాలని ఇల్లు ఇల్లు స్థలం ఇవ్వాలని భూమిలేని వారికి రెండెకరాల భూమి ఇవ్వాలని కోరుకుంటూ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిఎస్ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు తలమర్ల రామాంజనేయులు గారు కొడపగానిగాని పల్లి శ్రీరాములు గారు ఎం కృష్ణమూర్తి గారు ఆంజనేయులు సంజీవప్ప వరదరాజులు బండ్లపల్లి నరసింహులు గారు ఓబులపతి గారు మల్లికార్జున గారు పాల్గొనడం జరిగింది




# రాష్ట్ర పండుగగా వేమన జయంతి

- 19న జరిగే కార్యక్రమంలో అందరికీ ఆహ్వానం
- ఈ ప్రాంత విశిష్టత, వేమన గురించి దేశ నలుమూలలు తీసుకెళ్తాం
-ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి, మేజర్‌న్యూస్ : మహాకవి వేమన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిర్వహించిందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ వేమన జీవ సమాధి కటారుపల్లిలో అయ్యారు. ముఖ్యంగా కదిరి నియోజకవర్గ ప్రజలకు జానపద పాటలు, నాటకాలు అంటే మక్కువ అని, సాంస్కృతిక కళాత్మకతకుఇక్కడి వాసులు సుపరిచితులు అని తెలిపారు. జీవితంలో కావాల్సిన ప్రాథమిక సూత్రాలు, జీవన సత్యాలు వేమన పద్యాలలో కనిపిస్తాయని తెలిపారు. ఆధునిక యుగంలోని పిల్లలకు వేమన గారి పద్యాలు, నాగరికతను భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని, అందులో భాగంగానే ఈ నెల 19న కటారుపల్లి వేమన సమాధి వద్ద జరిగే కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ తమ పిల్లలతో పాటు పెద్దలు పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తాను కదిరిని టూరిజం సర్క్యూట్‌గా కదిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని కృషి చేయడం జరుగుతోందని, అలాగే వేమనజయంతి రాష్ట్రపండుగా నిర్వహించుకోవడం జరుగుతోందని, అందులో భాగంగానే చేపట్టే కార్యక్రమాలు దేశ నలుమూలల విస్తరింప చేయడానికి కృషి చేయడం జరుగుందన్నారు. కదిరి ఎమ్మెల్యేగా ఉన్నానని, ఈ వేడుకను మరింతగా వన్నె తెచ్చేలా నిర్వహిస్తామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేమన పట్ల గౌరవం ఉందని తెలిపారు. రెడ్డిసంఘం నాయకులు ముందుండి నడిపించాలని, కుల, మతాల అతీతంగా వేడుకకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### ఎం జె పి బాలికల జూనియర్ కళాశాల పనులను పరిశీలించిన

## రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి



గుడిబండ మేజర్ న్యూస్ :-గుడిబండ మండలం పరిధిలో బీసీ వెల్ఫేర్ ప్రెసిడెంట్ బాలికల జూనియర్ కళాశాల పనులను పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి ,సుబ్బారెడ్డి మరియు గుడిబండ మండల కన్వీనర్ లక్ష్మనరసప్ప , వీరశైవ జిల్లా అధ్యక్షుడు దుర్గేష్ ,ఎంపిటిసి వనజశశిధర్ లాయర్ శివకుమార్ నిరంజన్ రాజు మండలం నాయకులు కార్యకర్తలు నూతనంగా నిర్మాణం జరుగుతున్న పనులను పరిశీలించారు.

## రక్త దానం చేయండి - ప్రాణ దాతలు కండి



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: పట్టణ పరిధిలోని అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం కర్ణాటక రాష్ట్రం పావగడకు చెందిన మాజాన్ అనే మహిళకు ఎం రక్తం అత్యవసరంగా అవసరమైంది. వైద్యులు రక్తం అందించాలని తెలియజేయగానే, ఉదయం నుంచి రక్త దాతలను వెతుక్కుంటున్నారు. అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించగానే, ట్రస్ట్ నిర్వాహకుడు మహమ్మద్ ఇందాద్ స్పందించారు. ఆపత్కాలంలో సదా ముందుండే ఇందాద్, మానవతా సేవా దృక్పథంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన విలువైన ఎం రక్తాన్ని దానం చేశారు. ఇప్పటివరకు 26వసారి రక్త దానం చేసిన టీడీపీ యువ నాయకుడు, 6వ క్లస్టర్ ఇంచార్జ్ ఇందాద్ ప్రాణదాతగా మిగిలారు. ఈ సందర్భంగా ఇందాద్ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

### సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలు

# జయప్రదం చేయండి

-సిపిఐ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఈనెల 18వ తేదీ ఖమ్మం నగరం నందు సిపిఐ శతాబ్ది ఉత్స వాల కరపత్రాలను గురువారం సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వేమయ్య, రాజేంద్ర బాబు మాట్లాడుతూ 2026 జనవరి 18 న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరం గసభ జరుగుతు న్నదని పార్టీ నాయ కులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మిక, విద్యార్థి, యువజన, రైతు, మహిళా తదితర ప్రజా సంఘాలను నిర్మించి వెట్టిచాకిరి విముక్తి కొరకు, కార్మికులు, కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సి.పి.ఐ. నిర్వహించింది. ఈ శతాబ్దకాలంలో ఎన్నో పోరాటాలు, ఎనెన్నో త్యాగాలు ఎంతో మంది అమరవీరుల రక్త తర్పరణతో ఎన్నెన్నో విజయాలు సాధించి భారతదేశ రాజకీయ చరిత్రలో సి.పి.ఐ. తనకం టూ ఒక ప్రత్యేక స్థానం సంపాదిం చుకున్నదన్నారు. భూమికోసం, భుక్తికోసం నిరంకుశ నిజాంను గద్దె దించడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగా లతో, మూడువేల గ్రామాల విముక్తి, 10 లక్షల ఎకరాలభూ మిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది, పున్నప్ర వాయిలర్, తెభాగ లాంటి వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది. ఫలితంగానే పాలకులు భూసంస్కరణ చట్టం, గరీభీహఠావో, బ్యాం కుల జాతీయకరణ అనేక సంస్కరణలను చేయాల్సివచ్చింది. పోరాటాల ద్వారా దేశంలో అనేక కార్మిక సంక్షేమ చట్టాలను సాధించింది కమ్యూనిస్టుపార్టీ అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జింక చలపతి, కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, మధు, నల్లజోడు పవన్ కుమార్, కదిరప్ప, బాలస్వామి, వినోద్ కుమార్, మహదేవ్, వేమ నారాయణ, శేషం మహేంద్ర, చలపతి నాయుడు, మధు నాయక్, ఈఎస్ వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సకల రాజా, జిల్లా ఆర్గనై జింగ్ కార్యదర్శి కమల్ భాష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా మానవ హక్కుల సమితి అధ్యక్షుడిగా పోతురాజు ప్రసాద్ నియామకం



హిందూపురం మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా స్థాయి సమావేశంలో విశ్రాంత ప్రిన్సిపాల్ పోతురాజు ప్రసాద్‌ను గౌరవ అధ్యక్షుడిగా నియమించారు. జాతీయ అధ్యక్షుడు ఎస్.వి. రమణయ్య నియామక పత్రం, గుర్తింపు కార్డు అందజేశారు. ప్రసాద్ మాట్లాడుతూ, బాధితులకు అండగా నిలబడి, నీతి-నిజాయితీతో సేవ చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యలకు 949507269 వాట్సాప్ నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని, అధికారులతో సమన్వయం చేసి పరిష్కారం చూపిస్తానని తెలిపారు. సమితి ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

### రేపు ఇనగలూరు పంచాయతీలోని

# చింతతోపు వేలంపాట

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఇనగలూరు గ్రామ పంచాయతీలోని 2025-26 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ ఆధీనంలో ఉన్న చింత చెట్ల ఫలసాయానికి రేపు అనగా శుక్రవారం ఇనగలూరు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట మధ్యలో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో పద్మ పంచాయతీ అభివృద్ధి అధికారి హెచ్ . రంగనాథ్ ఓ ప్రకటనలో తెలియజేశారు. పాల్గొనదలచినవారు ముందుగా 5000 రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాల్సి ఉంటుందని వారు తెలిపారు. వేలంపాట దక్కించుకున్న వారికి డిపాజిట్ మొత్తం 5000 రూపాయలను వాపస్ఇవ్వబడదన్నారు. మిగతా వారికి వెనక్కి ఇవ్వబడునని తెలిపారు. వేలం పాట పాడు వారందరూ ఆధార్‌కార్డులను తీసుకురావాలన్నారు వేలంపాట దక్కించుకున్న వారు వేలం పాట పాడిన రోజు సాయంత్రం ఐదు గంటల లోపు పాట పాడిన మొత్తం డబ్బులను చెల్లించాల్సి ఉంటుందని వారు తెలిపారు. ఆసక్తి కలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## హత్య నిందితులు అరెస్ట్



**తనకల్లు, మేజర్ న్యూస్ :** తనకల్లు పోలీస్ స్టేషన్ ఎదుట వ్యక్తిని కొడవళ్లతో నరికి హత్య చేసిన ఘటన సోమవారం స్థానికంగా కలకలం రేపింది. రాగినేపల్లి గ్రామానికి చెందిన ఎర్రి హరి, ఎర్రి చిన్నప్ప, ఎర్రి శంకరప్ప, ఎర్రి గంగులప్ప లు నలుగురు కలిసి మార్పూరి వాండ్ల పల్లి గ్రామానికి చెందిన ఇడగొట్టు ఈశ్వరప్పను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. భార్య తప్పిపోయిందన్న అనుమానంతో ముందుగా పోలీసులను ఆశ్రయించిన ఎర్రి హరి, పథకం ప్రకారం పోలీస్ స్టేషన్ ఎదుట ఈశ్వరప్పపై దాడికి పాల్పడ్డాడు. తీవ్ర గాయాలతో ఈశ్వ రప్పను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుల కోసం గాలించి బుధ వారం మార్పూరి వాండ్ల పల్లి క్రాస్ వద్ద నలుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి స్కార్పియో వాహనం, రెండు కొడవళ్ళు, నాలుగు మొబైల్ ఫోన్లు, ఘటన సమయంలో ధరించిన దుస్తులు స్వాధీనం చేసుకొని ముద్దాయిని రిమాండ్ పంపినట్లు డిఎస్పి శివ నారాయణ స్వామి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ నాగేంద్ర, ఎస్సై గోపి, కానిస్టేబుల్ ఓబులేసు, జనార్దన్ నాయుడు, వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తనకల్లు, కోటపల్లి, బొంతల పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్టీయూ ఆధ్వ ర్యంలో రూపొందిం చిన స్టడీ మెటీరియల్ ను ఉచితంగా పంపిణీ చేశారు. ఎస్టీయూ నాయకులు, దాతలు ఎన్వీఎన్ ప్రసాద్, మారుతి కుమార్ సహకారంతో ఈ స్టడీ మెటీరియల్‌ను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం సమక్షంలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎస్టీయూ నిపుణుల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ స్టడీ మెటీరియల్ గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. విద్యా రంగంలో ఎస్టీయూ అందిస్తున్న సేవలను వారు కొనియాడారు. అలాగే ఎస్టీయూ మండల గౌరవాధ్య క్షులు మారుతి కుమార్ బొంతలపల్లి పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫస్ట్ మార్కులు సాధించిన విద్యార్థికి రూ.1000, రెండో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.750 నగదు బహుమతులు ప్రకటించడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ లక్ష్మప్రసాద్, జాఫర్, జిల్లా కార్యదర్శి ఎన్వీఎన్ ప్రసాద్, మండల గౌరవాధ్యక్షులు మారుతి కుమార్, ప్రధానోపాధ్యాయులు దామోదర్ నాయుడు, శ్రీనివాసులు తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని అరవింద పాఠశాల లో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఎంవీఐ- 1శ్రీనివాస్ బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, సెల్ ఫోన్ వాడకూడదని ఆయన సూచించారు. అలాగే అతివేగంగా, మద్యం సేవించి వాహనం నడపడం వంటి కారణాలతో రోడ్డు ప్రమాదాలు జరుగుతాయన్నారు.ముఖ్యంగా 18 ఏళ్ల లోపు మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఆయన కోరారు.



## శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి ప్రత్యేక చర్యలు

### జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి, శాంతి భద్రతల పరిరక్షణకు, రానున్న పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి, ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహణకు, ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు బుధవారం స్థానిక పట్టణ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, వివాదాలు, ఘర్షణలు జరగకుండా ప్రత్యేక నిఘా, కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, అల్లర్లకు శాంతిభద్రతల విఘాతానికి పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు, ప్రజలు ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయం సహకారంతో ప్రశాంత వాతావర ణంలో పంచాయితీ ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు రూపొందించామన్నారు. అక్రమ మద్యం, ఇసుక, పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలు తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు. ఇటువంటి వాటికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు రహదారి ప్రమాదాలు సంభవించే ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలు, రహదారి భద్రతా చర్యలు చేపట్టామని, జాతీయ రహదారికి అనుసంధానమయ్యే అప్రోచ్ రోడ్డు వద్ద వేగ నిరోధకాలు, సీసీ కెమెరాలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతల పర్యవేక్షణకు విలేజ్, వార్డ్ పోలీసు విధానాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళల రక్షణ భద్రతల కోసం మహిళా పోలీసుల ద్వారా గ్రామాల్లో పర్యవేక్షించడం బాల్య వివాహాలు గంజాయి, సైబర్ మోసాలు, ఫోక్సో కేసులు, నూతన చట్టాలపై అవగాహన కల్పించడం, రోడ్డు ప్రమాదాల పై ప్రత్యేక దృష్టి ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణ ఆస్తి నష్టాల నివారణ, చోరీల నియంత్రణ, ప్రజలకు రక్షణ, సకాలంలో సహాయ సహకారాలు అందించడానికి రాత్రివేళలో గట్టి కోసం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద వాహనాలు, ద్విచక్ర వాహనాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ సందర్శించే ఫిర్యాదు దారుల పట్ల గౌరవం గా వ్యవహరించి వారికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించా రు. సర్కిల్ పరిధిలోని శాంతి భద్రతలు, ప్రస్తుత పరిస్థితులపై సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. నానాటికి పెరిగిపోతున్న మొబైల్ ఫోన్లో చోరీ నియం త్రణ, రికవరీల నిమిత్తం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.శాంతిభద్రతలు, రహదారి ప్రమా దాలు నియంత్రణకు సీసీ కెమెరాలు, రోడ్ల పర్యవేక్షణలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ హేమంత్ కుమార్, సీఐ శివ రాముడు, ముదిగుబ్బ ఎస్సై కేతన్న, ఏఎస్ఐ బాబు నాయక్, నాగభూషణం సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతమే లక్ష్యంగా చేరికలు

### - జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు, ప్రజా సంక్షమ విధానాలు, హిందూ ధర్మం పరిరక్షణ కోసం చేస్తున్న విధానాలను మెచ్చి జిల్లాలో రోజురోజుకు బిజెపిలో ప్రజలు, యువత పెద్ద ఎత్తున చేరుతున్నట్లు జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో పెద్దవడుగూరు, కూడేరు మండలానికి చెందిన దళిత సామాజిక వర్గానికి చెందిన .. యువకులు పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ రోజురోజుకు.. జిల్లాలో బిజెపి మరింత బలోపేతమే లక్ష్యంగా.. ముందుకెళ్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో సుధాకర్,కృష్ణమూర్తి, సుధాకర్ రావు,శివ,మధు,పవన్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మొదటి జిల్లా అధ్యక్షులు మలోబులు, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు సాకే శివశంకర్ , రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యురాలు కొట్టం జయలక్ష్మ, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

## కుక్క కాటుతో ఐదుగురికి రక్త గాయాలు

### ఇద్దరి పరిస్థితి విషమం



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మధూడి గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన ఏడు మంది పై కుక్క దాడి చేసి కాటు వేసి తీవ్ర గాయాల పాలైన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. బాధితులు వెంటనే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళగా అక్కడ వైద్య సిబ్బంది మందులు అందుబాటులో లేవని తెలిపినట్లు బాధితులు నింగమ్మ, వీరభద్రప్ప, హనుమంత రాజు,తిప్పమ్మ,ఒక బాలుడు తెలిపారు. దీంతో చేసేదేమీ లేక రొళ్ళ మండలానికి వెళ్లి చికిత్స పొందాల్సి ఉందని తెలిపారు. ఏడు మందిలో ఐదుగురు తీవ్ర గాయాలు చికిత్స పొందుతున్నారు మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న అగళి మండల కన్వీనర్ తిప్పేస్వామి, నియోజకవర్గ కల్చరల్ సెల్ అధ్యక్షుడు రాజన్న, వెంటనే రొళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.

## అభివృద్ధిని ఓర్చుకోలేక వైసీపీ విష ప్రచారం

ఆపత్కాలంలో అత్యద్భుత సేవలు అందిస్తున్న 104, 108 అంబులెన్స్‌లు

ప్రాణాలు కాపాడుతున్నా.. వైసిపికి కడుపు మంట తగ్గలేదు..

గత ప్రభుత్వంలో వైసిపి ఏ విధంగా అంబులెన్స్లను నిర్వహించిందో అందరికీ తెలుసు..

అంబులెన్స్ సేవలపై వైసీపీకి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసి వరుణ్



**అనంతపురం మేజర్ న్యూస్:** ప్రతినిధి ఎప్పుడూ.. శవాలపై రాజకీయం చేయాలని ఆలోచన చేసే వైసిపికి కూటమి ప్రభుత్వం ప్రాణాలు కాపాడుతుంటే కడుపు మండుతున్నట్టుంది. అందుకే ఆపత్కాలంలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న 104, 108 అంబులెన్స్ సేవల పై కూడా వైసిపి విష ప్రచారం చేస్తోంది. బుధవారం అనంతపురం సర్వజన ఆస్పత్రిలో ఉన్న 104, 108 అంబులెన్స్ వాహనంలో ఉన్న అత్యాధునిక సేవలను పరిశీలించిన అనంతరం ఆయన పాత్రికేయుల సమావేశంలో వైసీపీకి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జీతాలు కూడా సరిగ్గా ఇవ్వలేదని, డీజల్ లేక వాహనాలు శిథిలావస్థకు చేరాయన్నారు. గోల్డెన్ అవర్స్ లో ప్రాణాలను కాపాడడంలో ప్రభుత్వ అంబులెన్సులు 95 శాతం స్పస్ రేట్ సాధించాయన్నారు. 47 రకాల పరీక్షలు అంబులెన్స్ లోనే అందుబాటులో ఉన్నాయని, వీడియో మానిటర్ ద్వారా డాక్టర్ అంబులెన్స్ లోనే సిబ్బంది ద్వారా వైద్యం అందిస్తున్న విషయాన్ని వైసిపి నేతలు తెలుసుకోవాలన్నారు. డిజిటల్ హెల్త్ ప్రజల కోసం ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ సదుపాయం తమ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఎంతో చిత్తశుద్ధితో వైద్యరంగంలో అత్యద్భుత సంస్కరణలు తీసుకొస్తున్నారు అన్నారు. మరోసారి వైసిపి ఇలాంటి దుష్ప్రచారం చేస్తే క్షేత్రస్థాయిలో కూటమి పార్టీల నేతలు తిప్పికొడతారని వరుణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అం్మ ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు రాపా ధనుంజయ, ఇండ్ల కిరణ్ కుమార్, సంజీవ రాయుడు, గౌతం, సిద్ధూ, జిల్లా సహాయ కార్యదర్శిలు జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, పురుషోత్తం రెడ్డి, జనసేన సీనియర్ నాయకులు చైతన్య కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, ఎశ్రీం చోటు, దరాజ్ భాష, కార్యదర్శులు సంపత్, ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, వీరమహిళలు అనసూయ, సుజాత, దాసరి సరిత, శైలజ, మంజుల, శరణ్య మరియు నాయకులు సుంకర ప్రసాద్, హిద్ధూ, పూల విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై ను సన్మానించిన సీనియర్ నాయకులు పూలకుంట చెన్నప్ప

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** బుధవారం గుమ్మగట్ట మండల కేంద్రంలో నూతనంగా వచ్చిన ఎస్సై చిన్నరాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు పులకుంట చెన్నప్ప అనంతరం ఎస్సై చిన్నరాయుడు శాలువా కప్పి పులమాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో తాళ్లకేర సత్యనారాయణ రెడ్డి గౌనికుంటా గోవిందప్ప బిటిపి జయరాం రెడ్డి తదితరులు ఎస్సై మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## చెరువుకు నీళ్లు అందించే హంద్రీనీవా కాలువను పరిశీలించిన రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ నాగరాజ్ స్వరూప్ కుమార్

**అమరాపురం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో హంద్రీనీవా కాలువ పనులను సందర్శించిన రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి అమరాపురం మండలం సింగల్ విండో ప్రెసిడెంట్ ఎన్ గణేష్, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి, రఘు, నాగరాజు, రామ్మూర్తి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అమరాపురం మండల పరిధిలో హంద్రీనీవా ప్రాజెక్టు కాలువ పనులను రాష్ట్ర చిప్ ఇంజినియర్ నాగరాజు సే స్వరూప్ కుమార్ పాటు పరిశీలించిన రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి అమారాపురం మండల తెదేపా నాయకులు ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా ప్రాజెక్టు కాలువ ద్వారా మడకశిర నియోజకవర్గం చెరువులు నింపే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారు. అంతే కాకుండా మడకశిర నియోజకవర్గం ఎంఎల్ఏ ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నాయకత్వములో త్వరలోనే ఆమరాపురం నికి హంద్రీనీవా కాలువ ద్వారా నీరు చేరుకుంటాయని నియోజకవర్గంలో గుడిబండ, హలుకూరు, అల్లదపల్లి కాలువను పరిశీలించారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా జల హారతి ఇవ్వడం జరుగుతుందిఅని తెలియజేశారు నియోజక వర్గంలో రైతులు అందరూ ఎంఎల్ఏ ఎంఎస్ రాజు కి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి లకు కృత్జ్ఞతలు తెలియజేశారు.



### విద్యార్థి సంఘం నాయకులపై అక్రమ కేసులను ఖండించిన

# యువజన సంఘాలు

**హిందూపురం మేజర్ న్యూస్** హిందూపురం ఎన్నికల హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే విద్యార్థి యువజన సంఘాల నాయకులపై అక్రమ కేసులు కట్టడం, ఇబ్బందులు పెడుతున్నారంటూ వాటిని ఖండించిన విద్యార్థి యువజన సంఘాల నాయకులు,రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి చర్యలు ఆపాలని డిమాండ్ చేస్తూ హిందూపురం పట్టణంలో సమావేశం నిర్వహించారుయ్.సా= యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు మనోజ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు బాబావలి, వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కదిరిష్, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు భరత్ చంద్ర మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాపరిపాలన కాకుండా 'రెడ్ బుక్ రాజ్యాంగం' నడుపుతున్నారని, విశాఖపట్నంలో విద్యార్థి నాయకులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఎన్‌డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఉద్యమిస్తున్న నాయకులపై కేసులు పెడుతూ జైలుకు పంపుతున్నారని వారు ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైయస్సార్సీపీ ప్రభుత్వాన్ని విమర్శించిన నాయకులపై కేసులు పెట్టకుండా ఉంటామని చెప్పిన మంత్రి నారా లోకేష్ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అదే చర్యలు తీసుకుంటున్నారని మండిపడ్డారు.విద్యార్థి యువజన ఉద్యమాలను అణచివేయడానికి కేసులు, ఉపయోగపడుతున్నాయని, ఇలాంటివి ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనోక్, బాలరాజు, చింటూ, వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాయకుడికి అపూర్వ స్వాగతం

ప్రత్యేకపూజలో మాజీ ఎంపీ



**కుందుర్పి (మేజర్ న్యూస్)** మండలపరిధిలోని బెస్తరపల్లి లో గత రెండురోజులుగా అంగరంగ వైభవంగా గ్రామ దేవత సవారమ్మ జాతర మహోత్సవం జరుగుతున్న విషయం తెలిసింది.ఈజాతర మహోత్సవానికి రాజకీయ ముఖ్యనేతలతో అనేకమంది ప్రముఖులు పాల్గొన్నారు. బెస్తరపల్లి వైసిపినాయకుల ఆహ్వానం మేరకు కళ్యాణ దుర్గం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త,మాజీ ఎంపీ తలారిరంగయ్య రెండో రోజు బుధవారం హాజరయ్యారు స్థానిక గ్రామసర్పంచ్ మమత ధనుజయ,వైసీపీపంచాయతీ కన్వీనర్ బీటీ లెనిన్ బాబు,సీనియర్ నేత హనుమంతరాయుడు, మేధావివిభాగం నాయకులు బాబు,ఎంపిటిసి కవిత ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు ఆయనకి ఘన స్వాగతం పలికి డప్పుచప్పుళ్లతో,బాణసంచా కాల్చుతూ గ్రామప్రధాన వీధులలో ఊరేగింపుగా తీసిళ్లారు.గ్రామదేవత సవరమ్మ దేవాలయంలో జరిగిన ప్రత్యేకపూజాలో పాల్గొన్న రంగయ్య సమృద్ధి వర్షాలతో పంటలు బాగా పండి మంచిఆరోగ్యంతో ప్రజలందరు సుఖసంతోషంగా ఉండేలా ఆశీర్వదించాలని దేవతను మొక్కుకున్నారు.ప్రజల ఆప్యాయతలను పొందుతూ తలారిరంగయ్య పలువురు వైసీపీ నాయకుల ఇళ్లకువెళ్లి విందును స్వీకరించి,వారి యోగక్షమాల గురించి అడిగి తెలుసుకున్నారు.జాతరకు తలారి రంగయ్య రావడంతో వైసీపీ శ్రేణుల్లో నూతనఉత్తేజం వెలివేరిసింది.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ హనుమంత రాయుడు,వైసీపీ మండల కార్యదర్శి మఠం భీమప్ప వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పాలాక్ష, ఎస్సీ సెల్ రాష్ట్ర నేత నాగరాజు బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ రాము, పబ్లిసిటీవింగ్ రాష్ట్ర నేత గుర్రంలింగప్ప,వైసిపి మహిళావిభాగం తాలూకా అధ్యక్షరాలు నాగలక్ష్మ,మాజీ కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి,మండలఉపాధ్యక్షులు భీశిరెడ్డి సీనియర్ నాయకులు తిప్పేస్వామి,వన్నూర్ రెడ్డి, విజయ్ కుమార్,ప్రజా సంఘాల తాలూకా నాయకులు తిప్పేస్వామి, మరిస్వామి,వీరేశ్,సీనియర్ నాయకులు సర్పంచులు మారుతీశ్వరిరామ్మూర్తి వరలక్ష్మ వెంకటేష్, మహదేవమ్మ,హసీనాబీ అతావుల్లా,జగన్,గంగాధర్, కుందుర్తి మహంతపురం పంచాయతీ కన్వీనర్లు నేతిమల్లికార్జున,ఈరన్న స్థానిక నాయకులు వలసమూర్తి అనేకమంది వైసిపి నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



### శ్రీ సద్గురు త్యాగరాజ స్వామి

# ఆరాధన మహోత్సవం



**కదిరి, మేజర్ న్యూస్ :** శ్రీ సద్గురు త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవం బుధవారం పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం, మంగళ వాయిద్య కళాకారుల సంఘం సభ్యులు ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నందు నిర్వహించారు. ప్రతి సంవత్సరం పుష్య బహుళ పంచమి నాడు తిరుమయూరు లో త్యాగరాజు మహోత్సవ సభ నందు త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తారన్నారు. త్యాగరాజ స్వామి దాదాపు 800 కీర్తనలు అర్పించారని వీటిలో చాలావరకు మాతృభాష తెలుగులో రచించినవే అని పేర్కొన్నారు. త్యాగరాజు స్వామి స్వరపరిచిన వేలాది భక్తి సంగీత ఖండాలతో భారతదేశంలో కర్ణాటక సంగీతానికి పునాది వేసిన సంగీత మేధావి తెలిపారు. వ్యాప్తంగా అనేక సంగీత ఉత్సవాలు నిర్వహించబడుతున్నాయి. ప్రతి సంవత్సరం జనవరి ఫిబ్రవరి నెలలో ఆరాధన అత్యంత ప్రసిద్ధమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ తో పాటు పెద్ద ఎత్తున వాయిద్య కళాకారులు, సంఘం పెద్దలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# మానసిక ఉల్లాసానికి జానపద కళలు

### అనంత మహిళా మండల అధ్యక్షురాలు తోట సరోజమ్మ



**తనకల్లు, మేజర్ న్యూస్ :** జానపద కళలు మానసిక ఉల్లాసానికి, శారీరక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని అనంత మహిళా మండలి అధ్యక్షరాలు తోట సరోజమ్మ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సహకారంతో అనంత మహిళా మండలి ఆధ్వర్యంలో తనకల్లులో ఉచిత కోలాటం ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని కోలాటం, చెక్కభజన, జెక్కికి వంటి సంప్రదాయ జానపద నృత్యాలను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. రంగురంగుల వస్త్రధారణ, జానపద గీతాల నడుమ సాగిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తోట సరోజమ్మ మాట్లాడుతూ, నేటి యాంత్రిక జీవన విధానంలో జానపద కళలు మానసిక ఒత్తిడిని తగ్గించి ఉల్లాసాన్ని పెంచుతాయని తెలిపారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలంటే ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రదర్శనలను తిలకించారు. జానపద కళలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని పలువురు ప్రశంసించారు.

### రామాంజినమ్మకు ఘనంగా సన్మానించిన

# లేపాక్షి తెలుగు తమ్ముళ్లు..



**లేపాక్ష మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని కల్లూరు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకురాలు రామాంజనమ్మ ను రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ సభ్యురాలుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ విషయమై లేపాక్ష తెలుగు తమ్ముళ్లు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మొదట ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత ఆమె మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను అధినేత చంద్రబాబు నాయుడు గుర్తించి రాష్ట్ర ఎస్సీ కమిషన్ లో మెంబర్ గా నియమించడం చాలా సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, ఇతర నాయకులు మాట్లాడుతూ టిడిపి అధినేత కు కృతజ్ఞతలు తెలిపారు. హిందూపురం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక అభిమానం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ క్రిష్టప్ప, సీనియర్ నాయకులు మారుతీ ప్రసాద్, చంద్రశేఖర్, మాలక్క, మాజీ కో ఆప్షన్ నెంబర్ షేక్షవలి , గోవిందు, డిష్ మంజు, కొండూరు సిద్ధార్థ్, నాయనపల్లి శేఖర్ , మూర్తి, అంగడి అంజి , మండల సమైక్య నాయకురాలు అరుణ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .




## ఏబిఆర్ఎంఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా వృత్తి విద్యాధికారి గురవయ్య..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా వృత్తి విద్యాధికారిగా ఎస్వీఎస్ గురువయ్య శెట్టి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా లోని కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, బోధినేతర సిబ్బంది , వివిధ సంఘాల నాయకులు సీనియర్ ప్రిన్సిపాల్ రఘునాథ్ రెడ్డి, బాలప్ప, రెగ్యులర్ లెక్చరర్ల సంఘం శ్రీధర్ రెడ్డి, వెంకట్ నరసయ్య, ఏపీ ఎన్జీవో ఇంటర్మీడియట్ విద్య కార్యదర్శి రాఘవేంద్ర గౌడ్, రామకృష్ణ కాంట్రాక్ట్ లెక్చరర్ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. రామాంజనేయులు, మహిళా కార్యదర్శి సత్యనారాయణమ్మ, సాలెం రాజు, కే. నాగరాజు, రెహనాబాను ,శాంతి తదితరులు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డి వి ఈ ఓ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా గౌరవ డివి ఈవో చేతులు మీదుగా ఏ బి ఆర్ ఎం ఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.

## నేటి నుండి 'మీమాటే ముఖ్యం'

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్ నందు నేడు గురువారం నుండి వారం రోజులపాటు' మీ మాటే ముఖ్యం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పట్టణ సీఐ ఆరోహణరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పట్టణ పరిధిలోని ప్రజలు కేసు సమస్యలు ఏమైనా ఉంటే 'మీ మాటే ముఖ్యం' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఎన్నికలలో హామీలు చేయమని అడిగితే అక్రమ కేసుల ?



ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే విద్యార్థి యువజన
సంఘాల నాయకుల పైన రౌడీషీట్
రాష్ట్రంలో ప్రజా పరిపాలన కాకుండా
రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్న నారా లోకేష్
విశాఖపట్నంలో విద్యార్థి యువజన సంఘాల నాయకుల పై
పెట్టిన రౌడీషీట్ ను ఎత్తివేయాలి
రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో
పత్రిక విలేకరుల సమావేశం
ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఏఐఎస్బి, పిడిఎస్యు ఎన్ఎస్యుఐ,
వైయస్సార్ విద్యార్థి విభాగం బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నడంతో నాయకుల పైన అక్రమ కేసులు బనాయించి రౌడీషీట్లు ఓపెన్ చేయడాన్ని ఖండిస్తూ బుధవారం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కోట్రేస్, ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీ, ఎన్ఎస్యువై రాష్ట్ర సమన్వయకర్త నరేష్ వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకుల పైన రాష్ట్రవ్యాప్తంగా కొన్ని జిల్లాలలో అక్రమ కేసులు బనాయిస్తూ రౌడీషీట్లు ఓపెన్ చేస్తూ జైలుకు పంపడాన్ని ఖండించారు. ఈ రాష్ట్రంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు మీ ఇంట్లో ఉన్న ఆస్తులు అడగడం లేదు. ఎన్నికలలో ఏవైతే హామీలు ఇచ్చారో విద్యార్థులకు యువజనలకు వాటిని అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ.. ఉద్యమాలు చేస్తే గత ప్రభుత్వంలో ఈ ప్రభుత్వంలో పెట్టిన దొంగ కేసులను బయటికి తోడి విద్యార్థి యువజన సంఘాల నాయకులను జైలుకు పంపుతూ రౌడీషీట్లు ఓపెన్ చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థి యువజన సంఘాల నాయకులను కేసుల ద్వారానో జైల్లోకు పంపడం ద్వారానో రౌడీ షీట్లు ఓపెన్ చేయడం ద్వారానో విద్యార్థి యువజన ఉద్యమాలను అనిచివేయాలని చూస్తూ రాష్ట్రంలో ప్రజా పరిపాలన కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో వైయస్సార్సీపి ప్రభుత్వం విద్యార్థి యువజన సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పులు ప్రశ్నిస్తే వారి పైన కేసులు పెడతారా అని మన ప్రభుత్వం వస్తే మీకు విద్యార్థులకు ఏ సమస్య ఉన్న మా దృష్టికి నేరుగా తీసుకురండి మేము కేసులు పెట్టడం అరెస్టు చేయడం గృహనిర్బంధాలు చేయడం ఇలాంటివి మా ప్రభుత్వంలో ఉండదని చెప్పిన నారా లోకేష్ ఈరోజు మీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకుల పైన ఎలా కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాల నాయకుల పైన పెట్టినటువంటి అక్రమ కేసులు వేయాలని విశాఖపట్నంలో విద్యార్థి యువజన సంఘాల నాయకుల పై పెట్టిన రౌడీషీట్ను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు హనుమంతు వినోద్ ధనుంజయ శ్రీనివాసులు మంజునాథ్ పులి కార్తికేయ శేఖర్ నవీన్ నాని సమీర్ బాబ్జాన్ తేజ సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.